**రిపోర్టర్లు కావలెను**

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లా నందు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

**రిపోర్టర్లు కావలెను**

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల నందు బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675

సంపుటి 7 | సంచిక 277 | కర్నూలు | మంగళవారం, 20 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# సీట్ల సర్దుబాటుపై చంద్రబాబు దృష్టి

## అసంతృప్త నేతలను బుజ్జగించే పనిలో అధినేత

**అమరావతి, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**



పొత్తులతో పార్టీలో తిరుగుబాట్లు తలెత్తకుండా చంద్రబాబు ముందస్తు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. సీట్ల సర్దుబాటుపై అసంతృప్త నేతలను క్షేత్రస్థాయిలోనే సెట్ చేస్తున్నారు. ఇక చంద్రబాబు బాటలోనే పవన్ పయనిస్తూ వరుస భేటీలతో అసమ్మతికి అడ్డుకట్ట వేస్తున్నారా? అనకాపల్లి అసంతృప్తిని చల్లార్చడానికి పవన్ చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చాయా? పవన్ నెక్స్ట్ ప్లాన్ ఏంటి అనేది రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఏపీలో టీడీపీ, జనసేన పొత్తు ఖరారు అయిపోయింది. ఇక బీజేపీ కూడా తమతో కలిసి వస్తుందంటున్నాయి టీడీపీ, జనసేన వర్గాలు. దీంతో టీడీపీ, జనసేనల్లో చాలామంది నేతలు త్యాగరాజులు కావాల్సి ఉంటుంది. తమ సీట్లను కోల్పోవాల్సి ఉంటుంది. ఇలాంటివాళ్లు ఇప్పటికే నిరసన స్వరాలు వినిపిస్తున్నారు. దీంతో ఉండవల్లి నివాసంలో మూడు రోజుల పాటు ఆశావహులతో మాట్లాడి, సీట్లు కోల్పోయేవారిని బుజ్జగిస్తున్నారు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు. అలాంటివాళ్లను ఏదో రకంగా సెట్ చేస్తామని హామీ ఇస్తున్నారు. ఇదిలాఉంటే.. మరోవైపు జనసేనలో కూడా సేమ్ సీన్ కనిపిస్తోంది. టీడీపీతో పొత్తు ఖరారయినా, జనసేన ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తుంది, ఏయే అసెంబ్లీ, పార్లమెంటు సీట్ల నుంచి బరిలో దిగుతుంది అనేది ఇంకా క్లారిటీ రాలేదు. దీనికితోడు బీజేపీతో కూడా పొత్తు ఉండే చాన్స్ ఉండడంతో, జనసేన ఆశావహుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. తమకు సీట్లు దక్కవేమో అనే భయం వాళ్లను వేధిస్తోంది. ఇక అనకాపల్లి పార్లమెంట్‌కు నాగబాబు పోటీ చేస్తారన్న ప్రచారం..జనసేనలో జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో గత వారం రోజులుగా అనకాపల్లి కేంద్రంగా పార్టీ కేడర్‌తో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు నాగబాబు. అయితే నాగబాబు నిర్వహిస్తున్న సమీక్షలకు దూరంగా ఉంటున్నారు సీనియర్ నేత కొణతాల రామకృష్ణ. ఆయన అసంతృప్తిగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో లేటెస్టుగా విశాఖ పర్యటనకు వచ్చిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్%ా%నేరుగా కొణతాల నివాసానికి వెళ్లి చర్చలు జరిపారు. పవన్‌తో భేటీ తర్వాత కొణతాల మీడియా ముందుకొచ్చారు. నాగబాబుతో తనకు ఎలాంటి విభేదాలు లేవంటూ చెప్పుకొచ్చారు. తాను ఎక్కడినుండి పోటీ చేయాలనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. పొత్తులపై పార్టీలు మాట్లాడుకుని నిర్ణయిస్తాయంటున్నారు ఆయన. ఇక కొణతాలతో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చర్చించామన్నారు పవన్. ఢిల్లీ నుంచి వచ్చాక మరింత స్పష్టత వస్తుందంటూ అనకాపల్లి ఎంపీ సీటుపై హింట్ ఇచ్చారు ఆయన. మొత్తానికి అనకాపల్లిలో అసంతృప్తి జ్వాలలను చల్లార్చే ప్రయత్నం చేశారు పవన్. ఇక జనసేన నేతలతో పవన్ ఇవాళ విడివిడిగా భేటీ కానున్నారు. తర్వాత రాజానగరం, రాజమండ్రి రూరల్, రాజమండ్రి అర్బన్, అనపర్తి నేతలతో మంతనాలు సీట్ల సర్దుబాటుపై చర్చిస్తారు పవన్..

# సింహం సింగిల్‌గానే వస్తుంది

- ఓటమి భయంతోనే పొత్తులు..!
- ఏపీ డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**



టీడీపీ అధినేత చంద్రబాబుపై విరుచుకుపడ్డారు ఏపీ డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు.. శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. చంద్రబాబు, లోకేష్ సభలకు, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సభలకు ఉన్న ప్రజా స్పందన గమనించండి అని సూచించారు. మాట ఇచ్చిన తరువాత వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకే చెల్లిందని దుయ్యబట్టిన ఆయన.. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోచేసే పరిస్థితి ఉండేది.. కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అలంటి పరిస్థితి లేదన్నారు. సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో సంక్షేమ %--% అభివృద్ధి పాలన అందిస్తున్నాం అని వెల్లడించారు. ఇక, గతంలో పాఠశాలలు పెచ్చులు ఊడిపోయేవి, నేడు గ్రానైట్ పలకలతో గదులు సిద్ధం చేశామని తెలిపారు ముత్యాల నాయుడు.. టీడీపీ వ్యతిరేకించినా విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం నేర్పిస్తున్నాం అన్నారు. కానీ, సొంత కూతురుని ఇస్తే.. మామనే వెన్నుపోటు పొడిచిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. అసలు, చంద్రబాబు అంత బలంగా ఉంటే ఎందుకు జనసేన పార్టీలో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పొత్తు కోసం వెంపర్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.. మరోవైపు.. చంద్రబాబు సీఎం కుర్చీలో కూర్చోవడానికి బాలయ్య, ఆయన కటుంబ సభ్యులు ఏవిధంగా సహకరించారో అందరికీ తెలుసని దుయ్యబట్టారు. నైతికవిలువలు లేని వ్యక్తి చంద్రబాబు.. బాబుకి ఇప్పుడు భయం పట్టుకుంది.. అందుకే పొత్తుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.. పందులు గుంపుగా వస్తే.. సింహం (సీఎం వైఎస్ జగన్) సింగిల్‌గా వస్తాడు అని వ్యాఖ్యానించారు.. సింహంలా జగన్ జూలువిదిల్చితే.. ఇతర పార్టీలు అన్నీ బంగాళాఖాతంలో కలిసిపోతాయని హెచ్చరించారు ఏపీ డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు.

# పాపువా న్యూ గినియాలో రెండు తెగల మధ్య గొడవ

**53 మంది మృతి, పలువురికి గాయాలు**

**పాపువా న్యూ గినియా, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

పాపువా న్యూ గినియాలోని ఉత్తర హైలాండ్స్‌లో గిరిజనుల మధ్య జరిగిన పోరులో దాదాపు 53 మంది మరణించారని స్థానిక పోలీసులు తెలిపారు. అయితే, ఎంగా ప్రావిన్స్‌లో రెండు తెగల మధ్య జరిగిన ఆకస్మిక దాడిలో పురుషులు మరణించినట్లు ఆస్ట్రేలియన్ స్టేట్ బ్రాడ్‌కాస్టర్ తెలిపింది. అయితే, పాపువా న్యూ గినియాలోని అన్ని హైలాండ్స్‌లో జరిగిన దాడిలో ఇదే అతి దారుణమైన ఘటన అని దేశ పోలీసు దళంలో సీనియర్ అధికారి జార్జ్ కాకాస్ చెప్పారు. అయితే, పసిఫిక్ దేశం వందలాది తెగలకు నిలయంగా కొలువై ఉంది.. వీరిలో చాలా మంది ఇప్పటికీ మారుమూల భూభాగంలో నివసిస్తున్నారు. ఇక, గత సంవత్సరం ఎంగా ప్రావిన్స్‌లో 60 మందిని చంపిన ఘర్షణలకు కారణమైన అదే తెగలకు చెందిన తాజా హింసలో పాల్గొన్నారని సమాచారం.

# ఈడీని మూసేస్తే బీజేపీ ఖాళీ అవుతుంది

**చాలామంది సొంత పార్టీలు పెట్టుకుంటారు**

**ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**



ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)ని మూసేస్తే సగం మంది బీజేపీ నేతలు ఆ పార్టీకి రాజీనామా చేస్తారని ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను మూసివేసి, మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 45ను రద్దు చేస్తే సగం మంది రాజకీయ నాయకులు బీజేపీని వీడుతారని చెప్పారు. శివరాజ్ సింగ్ చౌహాన్, వసుంధర రాజే వంటి బీజేపీ నేతలు సొంత పార్టీలను ఏర్పాటు చేసుకుంటారని అన్నారు.కాంగ్రెస్ నేత, న్యాయవాది అభిషేక్ సింఘ్వీ నివాసంలో ఆదివారం లంచ్ సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఈడీ ఇచ్చిన ఆరు సమన్లను కేజ్రీవాల్ దాటవేసిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమైనవని, రాజకీయ ప్రేరేపితమైనవని కేజ్రీవాల్ విమర్శించారు.

# సుందర పరివాహకంగా మూసీ

- మురుగునీరు తొలగించేలా శుద్ధిప్లాంట్
- ఉన్నతస్థాయి సమిక్షలో సిఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

హైదరాబాద్ మహానగరంలో మూసీనది ప్రారంభమయ్యే ప్రాంతం నుంచి చివరి వరకు మూసీ నది పరీవాహక ప్రాంతాన్ని మొత్తం ఉపాధి, ఆర్థికాభివృద్ధి ప్రాంతంగా రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బ్రిడ్జిలు, కమర్షియల్, షాపింగ్ కాంప్లెక్సులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు, హాకర్ జోన్లు, పాత్ వేలను ప్రభుత్వ, ప్రైవేటు పార్ట్నర్ షిప్ విధానంలో నిర్మించే విధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులను



ఆదేశించారు.మూసీనదిలో కాలుష్యాన్ని తగ్గించి, మురుగు నీరు ప్రవహించకుండా అవసరమైన ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలని సూచించారు.మూసీలో శుద్ధి చేసిన నీరు ప్రవహించేందుకు చర్యలు చేపట్టడంతోపాటు తగు నీటి మట్టం ఉండేలా చెక్ డ్యాంలు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతారా..?

- పవన్ కల్యాణ్‌పై అక్రమ కేసులు పెడుతున్నారు
- లోపాలు ఎత్తి చూపిస్తే బెదిరింపులకు దిగుతున్నారు
- జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి,ఫిబ్రవరి19(శ్రీచక్ర) :**



జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై అక్రమ కేసులు పెడుతున్నారు.. ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతారా..? అని నిలదీశారు జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్.. గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. వాలంటీర్ వ్యవస్థ లో ఉన్న లోపాలు ఎత్తి చూపిస్తే బెదిరింపులకు దిగుతున్నారు.. వాలంటీర్ ల వ్యవస్థకు బాధ్యులు ఎవరు..? అని మండిపడ్డారు. ప్రజల వ్యక్తి గత సమాచారం తీసుకుని ఎక్కడ స్టోర్ చేస్తున్నారు.. అలా వ్యక్తిగత సమాచారం తీసుకునే హక్కు మీకు ఎవరు ఇచ్చారు..? ఇవే ప్రశ్నలు పవన్ కల్యాణ్ అడిగారు.. ఇలా ప్రశ్నిస్తే వాలంటీర్ ల వ్యవస్థను దూషించినట్లా? అని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం వైఎస్ జగన్ తన సైన్యం అని చెప్పుకునే, 2,55,461 మంది వాలంటీర్లలో 1,02,836 వాలంటీర్ల డేటా అసలు రికార్డులలోనే లేదు అంటూ సంచలన ఆరోపణలు చేశారు.. అసలు వీళ్లంతా ఎక్కడ ఉన్నారు తెలియదు..? అన్నారు. ఇక, ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులపై న్యాయ పోరాటం చేస్తాం అని ప్రకటించారు జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్. కాగా, గతంలో పలు సందర్భాల్లో వాలంటీర్లపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. అసలు వాలంటీర్లకు నాయకుడు ఎవరు? వారికి అన్ని అధికారాలు ఎందుకు? ప్రజల వివరాలు తీసుకెళ్లే ఎక్కడో పెట్టేస్తున్నారు.. ఎవరికో ఇవ్వాల్సిన అవసరం ఏంది అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.. ఇదే సమయంలో.. పవన్‌కు వ్యతిరేకంగా వాలంటీర్లు ఆందోళనలు నిర్వహించిన విషయం విదితమే.. ఇదే సందర్భంలో పోలీస్ స్టేషన్లలో సైతం ఫిర్యాదు చేశారు వాలంటీర్లు. అయితే, తాను మొత్తం వాలంటీర్ వ్యవస్థను తప్పుబట్టడం లేదని.. వాలంటీర్లలో ఉన్న కొందరు క్రిమినల్స్ గురించేనని.. అయినా అందరి డేటాను ఎవరి చేతిలోనో పెట్టాల్సిన అవసరం ఏంటి? అని పవన్ నిలదీసిన విషయం విదితమే.

# డీఎస్సీ నోటీఫికేషన్‌పై విచారణ నేటికి వాయిదా..!

**అమరావతి, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఆకుల వెంకట శేషశాయి, జస్టిస్ సుమతి ధర్మాసనం ముందు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్జీటీ టీచర్ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను కూడా అనుమతించడ%శీ% సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకం అని పిటిషనర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ తెలిపారు. దీనిపై బీఈడీ అభ్యర్థులను అనుమతించడం వలన పది లక్షల మంది డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్న పిటిషనర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.ఇక, దేశ అత్యున్నత న్యాయస్థానం, ఎన్సీటీఈ నిబంధనలుకు పూర్తిగా వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీల ప్రక్రియ చేపట్టిందన్న పిటిషనర్ తెలిపారు. తప్పులతడకగా నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాది మంది జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందన్న పిటిషనర్ ఆరోపించారు. ఇక, సుప్రీం కోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నా బీఎడ్ అభ్యర్థులను ఎలా అనుమతిచారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీం కోర్టు తీర్పు మీకు వర్తించదా అని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక్కసారి సుప్రీం కోర్టు ఆదేశాలు ఇస్తే అవి దేశ వ్యాప్తంగా అమలు కావలసిందే కదా అని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయస్థానం ప్రశ్నించింది. అయితే, ప్రధాన న్యాయమూర్తి సెలవు కారణంగా రేపు ఈ పిటిషన్ ను విచరిస్తామని ధర్మాసనం వెల్లడించింది.

# హాట్‌కేక్‌లా మారిన అనకాపల్లి ఎంపీ సీటు

**అనకాపల్లి, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

అనకాపల్లి ఎంపీ సీటు హాట్‌కేక్‌లా తయారైంది. అన్ని పార్టీలో అనకాపల్లి టికెట్ ఆశావహుల సంఖ్య పెరిగిపోతోంది. ఇతర రాజకీయ పార్టీల సంగతి ఎలా ఉన్నా జనసేనలో రోజుకో పేరు ఫోకస్ అవుతోంది. కొన్నా రోజుల క్రితం వరకు కొణతాల రామకృష్ణ పేరు వినిపిస్తే.. ప్రస్తుతం మెగా బ్రదర్ కొణిదల నాగబాబు ఫోకస్ అవుతోంది. అనకాపల్లి ఎంపీగా నాగబాబు పోటీ చేస్తారనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రపై పట్టుకోసం జనసేనాని.. తన అన్న నాగబాబుని అనకాపల్లి బరిలోకి దింపుతారంటున్నారు. మరి నాగబాబు వస్తే కొణతాల పరిస్థితి ఏంటి? రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీకి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర కూడా కీలకం కానుంది. 2019 ఎన్నికల్లో కూడా జనసేనాని పవన్ కళ్యాణ్ గాజువాక నుండి పోటీ చేశారు. ఓటమి పాలైనా ఉత్తరంధ్రను వదలలేదు. ఎప్పటికప్పుడు ఉత్తరాంధ్ర సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నారు. ఇప్పుడు రానున్న ఎన్నికల్లో కూడా పవన్ కళ్యాణ్ పోటీ చేయబోయే సీటుపైనే అందరి కళ్ళు ఉన్నాయి. దాన్ని దృష్టిలో పెట్టుకున్న పవన్ కళ్యాణ్ ఈసారి ఉత్తరాంధ్రకు తన అన్న కొణిదెల నాగబాబుని ప్రాతినిధ్యం వహించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది.ఉమ్మడి విశాఖ జిల్లాలో అనకాపల్లి ఎంపీ నియోజకవర్గం ఎంతో కీలకమైంది. గవర సామాజిక వర్గంతో పాటు కాపు సామాజిక వర్గం ఓట్లు డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉండటంతో.. ఆ వర్గాలకు చెందిన నాయకులు ఇక్కడ నుండి పోటీ చేయడానికి రెడీ అయిపోతున్నారు. ముఖ్యంగా అనకాపల్లి ఎంపీగా మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పోటీలో ఉంటారనే ప్రచారం గత ఆరు నెలలుగా జరుగుతూ వచ్చింది. రెండు నెలల క్రితం కొణతాల జనసేనలో జాయిన్ అవ్వడంతో.. అనకాపల్లి ఎంపీ కేండెట్ అయనేనని అందరూ భావించారు. ఆ క్రమంలో కొణతాల కూడా జనసేన కార్యక్రమాల్లో పాల్గొంటూ.. ముఖ్య నేతలతో టచ్‌లోకి వెళ్లి పని మొదలు పెట్టేశారు. అయితే సడన్‌గా జనసేనానిపవన్‌కళ్యాణ్ అన్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు అనకాపల్లి స్క్రీన్‌పై ఫోకస్ అవుతున్నారు. కొన్ని రోజుల నుంచి నాగబాబు అనకాపల్లి ఎంపీగా పోటీ చేస్తారనే ప్రచారం జోరుగా సాగుతుంది.

## రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసిన సంసద్ మహారత్న అవార్డు గ్రహీత ,రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



**ఢిల్లీ, ఫిబ్రవరి 19(శ్రీచక్ర):**

న్యూఢిల్లీలో ఈనెల 17వ తేదీ న్యూ మహారాష్ట్ర సదన్ లో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా చేసిన అత్యుత్తమ కృషికి గాను సంసద్ మహారత్న అవార్డు అందుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు సంసద్ మహారత్న అవార్డు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. 2019 నుంచి 2022 వరకు ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా అత్యుత్తమ సేవలు అందించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్కు ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ అనే సంస్థ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళ్ సై సౌందర రాజన్ చేతుల మీదుగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అందుకున్న విషయం తెలిసిందే .ఈ నేపథ్యంలో రాజ్యసభ మాజీ సభ్యులు వెంకటేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసి ఆమెచే అభినందనలు, ప్రశంసలు అందుకున్నారు

## నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న కాకర్ల





**ఉదయగిరి/వరికుంటపాడు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండల కేంద్రంలో గత ఐదు రోజుల నుండి భక్తి శ్రద్ధలతో పూజలు,యోగాలు, హొమములు నిర్వహించి నూతనముగా నిర్మితమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన శిలాప్రతిష్ట, ధ్వజారోహణ , కలశముల ప్రతిష్ట క్రతువులో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ పాల్గొని, స్వామి వారినీ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు అన్నప్రసాదములు లను అందించారు. అలాగే ఆలయ ధర్మకర్తల సభ్యులు ఆయన శాలువాతో సత్కరించారు. అనంతరం దేవస్థాన నిర్మాణ దాత పెండ్యాల సూర్యనారాయణ – అమ్మాజీ (అమ్మ ఫౌండేషన్ చైర్మన్),మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె దీపావెంకట్ మర్యాద పూర్వకంగా కలసి పలు విషయాలు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జి రాయుడు, సుంకర రాధాకృష్ణ, పావులూరి లక్ష్మీనారాయణ, రమేష్, పామూరు అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ గుత్తి వెంకట్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నేషనల్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం

**యర్రగొంపాలెం, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**



యర్రగొండపాలెం. వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్మా రాజయ్య కు వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సుందర య్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మహనీ యుల అవార్డుల మహొత్సవం లో ప్రముఖ సినీ నటులు పృథ్వీరాజ్, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, ప్రముఖ సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవాజ్ఞ శర్మ ల చేతుల మీదుగా వివేకానంద నేషనల్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం నాడు ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో గుమ్మా రాజయ్య కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం ఇంచార్జ్ తహసీల్దార్ ఉప్పలపాటి విజయభాస్కర్ హాజరై శ్యాలువాతో, పూలమాలవేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గర్నెపూడి వినయ్ కుమార్, ఎంఎస్ఎఫ్ నాయకులు మందాది అర్జున్, స్వేరో నాయకులు గర్నెపూడి మార్క్,జూనియర్ అసిస్టెంట్ రాచేటి బాబు, వి.హెచ్.పి.ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య,కార్యదర్శి కర్నమాల కోటేశ్వరరావు, ఆలేటి అనిల్,గుంటి వెంకి,ఉప్పల పాటి రమేష్, పిచ్చయ్య, వర్ల బాబురావు, విలియం కేరి,పల్లె నెహేమియా,తదితరులు పాల్గొన్నారు.

## సెబ్ పోలీసుల దాడులు... కర్ణాటక అక్రమ మద్యం పట్టివేత

- మొత్తం 100 అక్రమ మద్యం బాక్సులు పట్టివేత
- మొత్తం సీజ్ చేసిన విలువ ... రూ.8 లక్షల 60 వేలు
- దాడులలో పాల్గొన్న పోలీసులను అభినందించిన... జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్



**కర్నూలు, ఫిబ్రవరి 19(శ్రీచక్ర) :**

కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు కర్నూలు సెబ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఇంచార్జ్ అడిషనల్ ఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో కర్నూలు సెబ్ సూపరింటెండెంట్ ఎస్. రవికూమార్ పర్యవేక్షణలో ఎమ్మిగనూరు సెబ్ పోలీసులు సోమవారం కర్ణాటక అక్రమ మద్యం పై దాడులు నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం ను అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో మంత్రాలయం మండలము , తుంగభద్ర గ్రామము నుండి నారాయణ పురం పోవు రోడ్డునందు గల రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రూట్ వాచ్ చేయుచుండగా ఒక ఎరుపు రంగు కలిగిన ట్రాక్టర్ వాహనంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన 100 మద్యం బాక్సులు ఉండి ఒక్కొక్క బాక్సులో 96 (90 ఎం ఎల్) చొప్పున మొత్తం 9600 (90 ఎం ఎల్) ఒరిజినల్ ఛాయస్ విస్కీ టెట్రా ప్యాకెట్లతో అక్రమ రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకొన్నారు. డ్రైవర్ తో పాటు, మరొక వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగింది. అక్రమం మద్యంను సరఫరా చేయించుకునే మరో 5 మంది వ్యక్తులను కూడా ఈ కేసులో చేర్చడం జరిగినది. ముద్దాయిల వివరములు బోయ ఈరన్న మంత్రాలయం సప్లయ్ చేసేవాడు, డ్రైవర్ రాజశేఖర్, 100 కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం బాక్సులు ఒక్కొక్క బాక్సులో 96 (90 ఎం ఎల్)చొప్పున కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం మొత్తం 9600 (90 ఎం ఎల్) ఒరిజినల్ ఛాయస్ విస్కీ టెట్రా ప్యాకెట్లు, మొత్తం కర్ణాటక మద్యం విలువ మార్కెట్లో రూ.5 లక్షల 60 వేలు. సీజ్ చేసిన ట్రాక్టర్ వాహనం విలువ రూ. 3 లక్షలు గా వున్నది. ఈ దాడులలో సీ ఐ పీ భార్గవరెడ్డి , ఎస్ ఐ, ఎన్. సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కానిస్టేబుల్స్ లక్ష్మన్న, నరసింహారెడ్డి, భరత్, ఇంటెలిజెన్స్ టీం నరసింహులు, సోమశేఖర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఓ ప్రముఖ పత్రిక ఫోటోగ్రాఫర్ పై దాడి అమానుషం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాప్తాదులో చేపట్టిన సిద్ధం సభలో ఓ ప్రముఖ పత్రిక ఫోటోగ్రాఫర్ పై వైఎస్ఆర్సిపి కార్యకర్తలు దాడి చేయడం అమానుషమని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి , వైఎస్ఆర్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ పార్టీ కార్యకర్తలకు, గుండాలకు చేతులు మడచాల్సిన సమయం ఆసన్నమైందని, కత్తులు చేతపట్టే సమయం ఆసన్నమైందని రెచ్చగొడుతుంటే మరి ఇలాంటి సంఘటనలే జరుగుతాయని ఆరోపించారు. దీనికి బాధ్యత జగన్మోహన్ రెడ్డిదేనని, ఓటమి భయంతో ఎలాగైనా తిరిగి అధికారంలోకి రావాలన్న తపనతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు దీనిని గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో పత్రికలది ప్రధానమైన పాత్ర అని, అలాంటి పత్రికారంగ వ్యవస్థపై దాడి చేయడం ముమ్మాటికి నేరమన్నారు. దీనికి కారుకులైన వారిపై చట్టపరంగా కఠిన శిక్షవిధిచాలని డిమాండ్ చేశారు.

## సిపిఐ కార్యాలయంలో శివాజీ జయంతి వేడుకలు

**బిజెపి రాజకీయంగా చేస్తోందన్న నారాయణ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంత్రి వేడుకలను బీజేపీ, సీపీఐ నేతలు పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల సందర్భంగా కమలం నేతలపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీపీఐ కార్యాలయంలో సోమవారం శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కే.నారాయణ, పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. శివాజీని రాజకీయంగా బీజేపీ వాడుకుంటోందని మండిపడ్డారు. బీజేపీ రాజకీయం కోసం శివాజీని హిందూ మతోన్మాదిని చేసిందని అన్నారు. శివాజీ చరిత్రను బీజేపీ వక్రీకరించిందని విరుచుకుపడ్డారు. ఆయన లౌకిక వాది అని చెప్పారు. మోదీ క్యాబినెట్‌లో ముస్లింలకు చోటు లేదని.. ఆనాడే శివాజీ సైన్యంలో ముస్లింలకు చోటు కల్పించారని చెప్పారు. శివాజీ జీవితంపై గోవింద్ పన్సారే అనే కమ్యూనిస్టు పుస్తకం రాస్తే.. అతడిని చంపేశారని ధ్వజమెత్తారు. బీజేపీకు వ్యతిరేకంగా ఉన్న వారిపై దాడులు చేస్తున్నారని.. కేసులు పెడుతున్నారని సీపీఐ నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జనసేనాని కీలక నిర్ణయం

- పార్టీ నిధికి రూ.10 కోట్లు విరాళం

**అమరావతి, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

జనసేన పార్టీ నిధి కోసం 10 కోట్ల రూపాయలు విరాళంగా ప్రకటించారు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల నేతలతో సమావేశమైన పవన్.. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.. మన కూటమి అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. పార్టీ కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది అని స్పష్టం చేశారు.. రాష్ట్రంలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారని తెలిపారు పవన్.. మన కూటమి అధికారంలోకి వస్తోందని స్పష్టం చేసిన ఆయన.. క్షేత్రస్థాయి నుంచి మన బలాన్ని సద్వినియోగపరుకొంటూ కూటమిని గెలుపు దిశగా తీసుకెళ్లేందుకు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. వ్యక్తిగతంగా నా గెలుపు గురించి కాదు.. సమిష్టిగా గెలుపు కోసమే తొలి నుంచినా వ్యూహం, అడుగులు ఉంటున్నాయని తెలిపారు..జనసేన కోసం తపించి పని చేసిన ప్రతీ ఒక్కరికీ సముచిత గౌరవం కల్పించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు పవన్ కల్యాణ్.. 2019 తర్వాత పార్టీ బలంగా నిలిచేందుకు దోహదపడ్డ నాయకులకు అండగా ఉంటామని చెప్పారు. ప్రజారాజ్యం సమయంలో ఉన్న ఒక చిన్న పరిచయంతో ఒక నాయకుడికి 2014 తర్వాత టీటీడీ సభ్యుడిగా రెండు పర్యాయాలు పదవి ఇప్పించగలిగాను.. అప్పటికీ ఆయన మన పార్టీలోకి రాలేదని ఉదహరిస్తూ.. జనసేన కోసం నిలిచిన ఎవ్వరినీ విస్మరించేది లేదు అన్నారు. ఇప్పటి ఎన్నికల్లో స్థానాలు మాత్రమే కాకుండా కూటిమి ప్రభుత్వం ఏర్పడ్డాక వచ్చే అవకాశాలూ దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో కావచ్చు.. పీఏసీఎస్‌ల్లో, ఇతర కీలక నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానాలు మనకు దక్కుతాయి.. తద్వారా అందరినీ బలోపేతం చేసి ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. మూడింట ఒక వంతు పదువులు దక్కించుకుందాం అన్నారు. ఏపీకి సుస్థిర పాలన అవసరమని, అప్పుడే అభివృద్ధి సాధ్యమని, అలాంటి సుస్థిర పాలన మన కూటిమి అందించగలదని ఆర్థిక నిపుణులు, పారిశ్రామికవేత్తలు స్పష్టంగా చెబుతున్నారని తెలిపారు.. ఇక, పార్టీ పక్షాన ఎన్నికల నిర్వహణ కోసం రూ.10 కోట్లు తన స్వార్థితాన్ని నిధిగా ఇవ్వనున్నట్టు ఈ సమావేశంలో ప్రకటించారు జనసేన అధినేత పవన్ కల్యాణ్

## జీవన్ రెడ్డిపై పోటీకి సిద్ధం

**నిజామాబాద్, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి బిజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన సవాలు విసిరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిపై పోటీకి తాను సిద్ధమని అన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కొలేకనే జీవన్ రెడ్డి సోదరుడు తనపై కరపత్రాలు పంపిణీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జీవన్ రెడ్డి నాకు తండ్రి సమానుడు. ఆయన ఎదురుపడిన ప్రతిసారి వంగి ఆశీర్వాదం తీసుకుంటాను. సీనియర్ నేతగా ఉండి చిల్లర రాజకీయాలు చేయడం సరైంది కాదు. జగిత్యాలలో బీజేపీ బలపడుతుం డడాన్ని జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. 2014 నుంచి ఇదే తనకు చివరి ఎన్నికలని జీవన్ రెడ్డి చెబుతున్నారు. జీవన్ రెడ్డితో రాజకీయంగా కొట్లాడటానికి నేను సిద్ధం' అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణలో పార్టీలు, నేతల మధ్య పరస్పర మాటల దాడి పెరుగుతున్న విషయం తెలిసిందే.

## మంత్రి సురేఖకు డెంగ్యూ

**ఇటినుంచే విధుల నిర్వహణ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

తెలంగాణ అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ మంత్రి కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. గత ఐదు రోజులుగా ఆమె జ్వరంతో బాధ పడుతున్నారు. జ్వరం తగ్గక పోవడంతో వైద్య పరీక్షలు నిర్వహించడంతో డెంగీ పాజిటివ్ (ఆ।నిణబీ। ఈ।ల।స)గా నిర్ధారణ అయింది. డెంగీ జ్వరంతో బాధపడుతున్న కొండా సురేఖ.. తన మంత్రిత్వ శాఖల కార్యక్రమాలను హైదరాబాద్ లోని తన నివాసం నుంచే పర్యవేక్షిస్తున్నారు. రోవైపు ప్రతిష్టాత్మక మేడారం జాతర ప్రారంభం కానుండటంతో ఆ పనులపై ఫోకస్ చేస్తున్నారు. మంత్రి కొండా సురేఖ జ్వరంతో బాధ పడుతూనే మేడారం జాతర పనుల పురోగతిని, ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు.

# పత్రిక ఫోటోగ్రాఫర్ పై దాడి అమానుషం








**పెద్దకడబూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

అనంతపురం జిల్లా, రాప్తాడులో జరిగిన సీఎం జగన్ సిద్ధం సభలో ఫోటోలు తీస్తున్న ఓ పత్రిక ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ గుండాలు దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో పాత్రికేయులు ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనకు వామపక్షాలు సీపీఎం, సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించాయి. అంతకు ముందు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయంనకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే మండల అధ్యక్షులు బొగ్గుల సోమన్న, తాలూకా ఉపాధ్యక్షులు జె పుల్లయ్య, తాలూకా సహాయ కార్యదర్శి బొగ్గుల ఈరన్న, వామపక్షాల నేతలు తిక్కన్న, భాస్కర్ యాదవ్, వీరేష్, రాజు, టీడీపీ నాయకులు ఏసేపు, దశరథ రాముడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. సిద్ధం సభలో ఫోటోలు తీస్తున్న పత్రిక ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ దుండగులు విచక్షణ రహితంగా దాడి చేశారని మండిపడ్డారు. జర్నలిస్టులపై దాడులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరికట్టకపోతే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకొంటారని హెచ్చరించారు. తక్షణమే సీఎం జగన్ స్పందించి ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే నాయకులు భీమన్న, రామన్న, నారాయణ, మల్లికార్జున, ఏలియస్, లింగమూర్తి, రాజు, టీడీపీ నాయకులు మీ సేవ ఆంజనేయులు, నరసన్న, సుధాకర్, మబ్బు అంజినయ్య, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనయ్య, జనసేన పార్టీ నాయకులు సుభాన్ తదితరులు పాల్గొన్నారు.


## గుండెపోటుతో రెవెన్యూ అటెండర్ మృతి



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్ గా పని చేస్తున్న రాధాకృష్ణ సింగ్ (59) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. గత మూడు రోజుల క్రితం ఛాతీలో నొప్పి ఉందని కర్నూలుకు వెళ్లి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చారు. అయితే శనివారం ఛాతి నొప్పి ఎక్కువ కావడంతో తిరిగి మళ్లీ చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో కోలుకోలేక మృతి చెందారు. రాధాకృష్ణ సింగ్ మృతితో తహసీల్దార్ సురేష్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఆర్ఐ మహేష్, వీఆర్వోలు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గత ఐదు నెలల క్రితమే సింగ్ భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామ శివారుల్లో వెలసిన శ్రీ పాతూరు ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ మహాగణపతి మరియు కాశీ విశ్వేశ్వరుడు, శ్రీ నందీశ్వర స్వాముల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరుగనున్నట్లు ఆలయ పెద్దలు సోమవారం తెలిపారు. ఈ నెల 22న శోభకృత్ నామ సంవత్సర ఉత్తరాయణే, శిశిర ఋతౌ, మాఘమాసే, శుక్లపక్షే, తిథౌ త్రయోదశియాం, పుష్యమి నక్షత్ర యుక్తానాం గురువారం విగ్రహాల ప్రతిష్టాపన జరుగుతాయన్నారు. ఈ మహోత్సవాలు నేటి నుండి 22వ తేదీ వరకు నిర్వహించబడునని తెలిపారు. మంగళవారం జలాధివాసము, బుధవారం ధాన్యాధివాసము, శయ్యాదివాసము జరుగునని, సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతోపాటు హోమాది కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. గురువారం ఉదయము 6:00 నుండి శ్రీ మహాగణపతి, కాశీ విశ్వనాథుడు మరియు నందీశ్వరస్వాముల యంత్రస్థాపనతో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం సహస్ర కలశాభిషేకం, పంచామృతాభిషేకం, ఆకుపూజ, అష్టోత్తర శతనామావళి పూజ, మహా మంగళహారతితోపాటు తీర్థ ప్రసాద వితరణ జరుగునని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ మహోత్సవంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తాదులు, శివస్వాములు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## కురువ జోస్మితను విద్యాపరంగా ఆదుకుంటాం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

పెద్దకడుబూరు మండలంలోని హెచ్ మురవణి గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన కురువ మల్లేశ్వరి కుమారుడు పురుషోత్తంను, కుమార్తె జోస్మితను విద్యాపరంగా ఆదుకుంటామని కురువ సంఘం అసోసియేట్ జిల్లా అధ్యక్షులు గుడిసె శివన్న, ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి, పెద్దపాడు ధనుంజయ, జిల్లా ఉపాధ్యక్షులు ఉరుకుందు, పెద్దపాడు పుల్లన్న సోమవారం గ్రామానికి వెళ్లి పిల్లలను పరామర్శించారు. జోస్మిత చదువుల కోసం అయ్యే ఖర్చును కర్నూలు జిల్లా కురువ సంఘం భరిస్తుందని తాతలు భాస్కర్, హనుమంతులకు హామీ ఇచ్చారు. అబ్బాయికి తండ్రి నుంచి రావాల్సిన ఆస్తి విషయంలో కూడా అధికారులతో మాట్లాడి పూర్తి సహకారం అందిస్తామని వారు భరోసా ఇచ్చారు.

## జర్నలిస్ట్‌పై దాడికి పాల్పడడం అమానుషం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పిలవబడే జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం అమానుషమని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు యల్లప్ప, కార్యదర్శి బొగ్గుల తిక్కన్న విమర్శించారు. సోమవారం పెద్దకడబూరులో వారు మాట్లాడుతూ వృత్తిలో భాగంగా సమాచార కవరేజ్ కోసం వెళ్లిన అనంతపురం జిల్లా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీ కృష్ణ పై మూకుమ్మడిగా దాడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. పాలకులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులపై దాడులను ప్రోత్సహించడం మంచి పరిణామం కాదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను కాపాడడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫోటో గ్రాఫర్ పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో కీలక పరిణామం
### మేయర్ పదవికి మనోజ్ రాజీనామా..

**చండీగఢ్, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో తాజా ట్విస్ట్. బీజేపీ మేయర్ మనోజ్ సోంకర్ సుప్రీంకోర్టు విచారణకు ఒక రోజు ముందు ఆదివారం రాత్రి రాజీనామా చేశారు. చండీగఢ్ బీజేపీ చీఫ్ జతీందర్ మల్హోత్రా మాట్లాడుతూ, "నైతిక కారణాలతో మేయర్ రాజీనామా చేశారు. ఆప్, కాంగ్రెస్‌లు ఓట్ల ట్యాంపరింగ్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వాతావరణాన్ని పాడుచేశాయి. ఇప్పుడు, మళ్లీ ఎన్నికలు జరిగినప్పుడు, ఎవరు మెజారిటీ సాధిస్తారో ప్రజలకు తెలుస్తుంది," అని స్పష్టం చేశారు.

## ఛత్రపతి శివాజీ శోభాయాత్రను ప్రారంభించిన టి.జి భరత్



**కర్నూలు, ఫిబ్రవరి 19(శ్రీచక్ర):**

మహనీయుల చరిత్ర నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నగరంలోని బండిమెట్టలో బాల శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం శోభాయాత్రను టి.జి భరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలితా పీఠం సుబ్బుస్వామి పాల్గొన్నారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యం ఉందంటే అందుకు ఛత్రపతి శివాజీయే కారణమన్నారు. ఆయన ధైర్యం, సుపరిపాలనకు ఇచ్చిన ప్రాధాన్యం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కర్నూల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు జరుపుకునేందుకు విగ్రహం అందించడం తన అదృష్టంగా భావిస్తానని చెప్పారు. అంతేకాకుండా శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రం, హైదరాబాద్‌లో శివాజీ విగ్రహానికి తమ టిజివి గ్రూప్స్ నుండి విరాళమిచ్చినట్లు తెలిపారు. ఈ శోభాయాత్ర బండిమెట్ట నుండి రాజ్ విహార్ కూడలి వరకు సాగింది. ఈ కార్యక్రమంలో బాల శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నేను గెలిచాక సమస్యలన్నీ పరిష్కరిస్తా

● **టిడిపి ఇంచార్జి టి.జి భరత్**



**కర్నూలు, ఫిబ్రవరి 19(శ్రీచక్ర):**

తాను గెలిచిన వెంటనే కర్నూల్లోని సమస్యలన్నీ పరిష్కరిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ చెప్పారు. సోమవారం నగరంలోని 12వ వార్డులోని సిటీ రోస్ హెూటల్, వడ్డెగేరిలో టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. వీధుల్లోని ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని చెప్పారు. సంక్షేమ పథకాల పేరుతో డబ్బులు ఇచ్చి.. నిత్యవసర సరుకుల ధరలు, పన్నులు, కరెంట్ బిల్లుల రూపంలో ప్రజలపై భారం మోపారని వివరించారు. అందుకే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. తమ ప్రభుత్వంలో ప్రజలకు కష్టాలు రాకుండా చూసుకుంటామన్నారు. కర్నూల్లో అర్హులందరికీ పింఛన్లు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని టి.జి భరత్ హామీ ఇచ్చారు. వార్డుల్లో పరిశుభ్రత లేదని, దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచిన తర్వాత ఈ పరిస్థితిని పూర్తిగా మార్చి ప్రజలకు మంచి పాలన అందిస్తానని పేర్కొన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తెచ్చి చదువుకున్న యువతకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని తెలిపారు. తనపై నమ్మకం పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో టిడిపిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుపాల్ బాబు, చిన్నమ్మ, తారనాథ్, ఈశ్వర్, పెంచలయ్య, పండు, శ్రీనివాస్, ఆనంద్, అర్జున్, అభిలాశ్, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, బూత్ ఇంఛార్జీలు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కర్నూలు పూర్వవైభవానికై ఛత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

**కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష డిమాండ్**



**కర్నూలు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

కర్నూలుకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. సోమవారం కర్నూలు నగరంలోని బండిమెట్ట నుండి బాల శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సందర్భంగా శోభయాత్ర లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ చిన్నప్పటి నుండి అసాధారణమైన సైనిక, నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించారన్నారు. నైపుణ్యం కలిగిన మరాఠాల సైనికుల సైన్యాన్ని శివాజీ స్థాపించారని అన్నారు. నాడు ఆధిపత్య శక్తులను సవాలు చేయడానికి వినూత్న గెరిల్లా వ్యూహాలను ఉపయోగించి విజయం సాధించిన మహా యోధుడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు శివాజీ అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ ప్రతినిధులు శ్రీనివాసులు, ప్రేమ్, భార్గవ్, రామాంజినేయులు, ఖైసర్, నరేష్, కోటి మిత్ర బృందం పాల్గొన్నారు.



## వాలంటీర్ వ్యవస్థ ఆదర్శనీయం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాష
- వాలంటీర్ల ఉత్తమ ప్రతిభకు పురస్కారాలు




**కడపసిటీ, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

గ్రామ,వార్డు సచివాలయ సేవలతో ప్రభుత్వ పరిపాలనలో నూతన వరవడి సృష్టించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాష అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ గ్రౌండ్ నందు మున్సిపల్ పరిధిలోని వార్డు లకు సంబంధించి సచివాలయ వార్డు వాలంటీర్ల సేవా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాష హాజరయ్యారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాష మాట్లాడుతూ...దేశంలో ఎక్కడా లేని విదంగా గ్రామ ,వార్డు సచివాలయ వ్యవస్థను మన రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా స్థాపించడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల గడపకు చేరుస్తున్న మానవతా మూర్తులు వాలంటీర్లని కొనియాడారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ,కుల, మత,పార్టీ లకతీతంగా అవినీతి, వివక్షత లేకుండా అర్హులైన లబ్ధిదారులందరికీ అందించడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతి నెల 1 వతేది తెల్లవారక మునుపే తలుపు తట్టి అవ్వాతాతలకు పించలను అందజేస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో వాలంటీర్లు సైనికుల్లా పనిచేసి మెరుగైన సేవలందించారన్నారు. రాబోయే రోజులలో వాలంటీర్లు బాగా పనిచేసి రాష్ట్రా నికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ప్రతిభ చూపిన వాలంటీర్లను గుర్తించిన ప్రభుత్వం సేవా మిత్ర, సేవ రత్న, సేవా వజ్ర పేర్లతో సత్కరిస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా వివిధ సంక్షేమ పథకాలకు సంబందించి ఒక్క బటన్ నొక్కి అర్హత కలిగిన లక్ష ముప్పై తొమ్మిది కోట్ల రూపాయలను లబ్ది దారులందరికీ అకౌంట్ లలో జమ చేశారన్నారు. అలాగే గత ప్రభుత్వం డ్వాక్రా మహిళల, నిరుద్యోగుల విషయంలో మాటతప్పిందన్నారు. మన ప్రభుత్వం డ్వాక్రా రుణాలకు ఆర్థిక చేయూత నిచ్చి, లక్ష ల మంది నిరుద్యోగులకు ప్రతిభ ఆధారంగా పారదర్శకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. వై యస్ జగన్ మోహన్ రెడ్డి లాంటి రాష్ట్ర ముఖ్యమంత్రి కలకాలం వుంటే రాష్ట్రంలో పేదరికమే ఉండదన్నారు. నగర డిప్యూటీ మేయర్ లు బండి నిత్యానందరెడ్డి, ముంతాజ్ బేగం లు మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో ఇచ్చిన హామిలను నెరవేర్చలేదన్నారు. వై.యస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన నాటి నుండి పేద ప్రజల అభ్యున్నతికి నవ రత్నాల రూపంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వాటిని సచివాలయ గ్రామ వార్డు వాలంటీర్ ల ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు సేవలందించడంలో ప్రతిభ చూపిన ఆయా వార్డు లకు సంబంధించి 5 మందికి సేవ వజ్ర, 15 మందికి సేవా రత్న 1596 మంది వాలంటీర్లను అభినందిస్తూ సేవా మిత్ర పురస్కారాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాష అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రాకేష్ చంద్ర, కార్పొరేటర్లు, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా, వైఎస్సార్సీపి నాయకులు ఎస్. బి. అహమ్మద్ బాషా, ఆఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, నాయకురాళ్ళు, గ్రామ వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేను ఎక్కడైనా అవినీతి చేసి ఉంటే నిరూపించు ఎమ్మెల్యే రాచమల్లు

- నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

తాను ఎక్కడైనా ఒక్క అవినీతి చేసి ఉంటే నిరూపించు అని ఎమ్మెల్యే రాచమల్లుకు సవాల్ చేసిన మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. సోమవారం నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు వైసిపి ఎమ్మెల్యే రాజ్యంలో శివ ప్రసాద్ రెడ్డి దేవాదాయ శాఖ భూమిలో రోడ్డు వేస్తే అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, చెన్నకేశవ స్వామి ఆలయ భూముల్లో రోడ్డు వేసి భూమిని స్వాహా చేసే ప్రయత్నం ఎమ్మెల్యే చేస్తున్నాడంటూ ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు సోదరుడు మైలవరం కాలువ బంజరు భూమిని ఆక్రమించాడని, చౌటపల్లి లోనే క్రిస్టియన్ల భూమిని దొంగ డాక్యుమెంట్లు సృష్టించి స్వాహా చేశాడు అంటూ ఆయన అన్నారు. ప్రొద్దుటూరులో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్ లపై పిటిషన్లు వేసి వారి దగ్గర నుండి ఎమ్మెల్యే లంచాలు డిమాండ్ చేయలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఏనాడు అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని ఎమ్మెల్యే రాచమల్లు తనపై ఆరోపణలు చేయడం తగదని అవినీతి అక్రమాలకు తాను పాల్పడినట్లు నిరూపించాలని ఆయన కోరారు. గెలుపోటములు ప్రజాక్షేత్రంలో ప్రజలే నిర్ణయిస్తారని, ఏ పార్టీకి ఓటు వేసి ఏ అభ్యర్థిని గెలిపించాలో ప్రజలకు బాగా తెలుసునని ఆయన అభ్యర్థించారు. ఈ సమావేశంలో మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, ఎర్రన్న, టిడిపి నాయకులు పాల్గొన్నారు

## టిడిపి జెండాను ఎగరవేయాలని సీఎం సురేష్ నాయుడు జోరుగా ప్రచారం



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల్లో ప్రొద్దుటూరు ప్రజలు టిడిపిని ఆదరించాలని టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు పేర్కొన్నారు ఈ సందర్భంగా 11 వ వార్డ్ లో ఆయన పర్యటిస్తూ జోరుగా ప్రచారం చేస్తూ రానున్న ఎన్నికలలో ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు తెలిపారు. సోమవారం 11 వ వార్డు సార్వకట్ట వీధిలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముక్తియర్, ఈవి సుధాకర్ రెడ్డి, రాజుపాలెం మండలం మాజీ మండల అధ్యక్షులు మెట్టుపల్లి ప్రభాకర్ రెడ్డి,10వ వార్డ్ ఇంచార్జి నల్లబోతుల నాగరాజు, బీసీ నాయకులు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖలీల్ 8వ వార్డ్ ఇంచార్జ్ చెన్నయ్య,బషీర్,రసూల్, దాదా పీర్,మైను, దస్తగిరి, పొద్దుటూరు తెలుగు యువత కార్యదర్శి పల్ల సాయిరాం,టీడీపీ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశ్వకర్మ సంఖ్య దరఖాస్తు అనుకూలంగా ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

- ప్రొద్దుటూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

విశ్వకర్మ పథకం సంఖ్య అనుకూలంగా ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన ప్రొద్దుటూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో విశ్వకర్మ పథకం కింద వచ్చిన 2101 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ సూచనల మేరకు. ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. సందర్భంగా గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ దరఖాస్తుల సంఖ్యకు అనుగుణంగా ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం కల్పించే ఇచ్చి అన్ని వసుధలను కల్పించాలని కోరారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ దరఖాస్తులను పరిశీలించి అన్ని సచివాలయాలకు అందజేస్తామని ఆ తర్వాత ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షులు నరేంద్రరావు, రూరల్ మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్, మాజీ అధ్యక్షులు కంబగిరి, ఓబులేసు ,మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కుమారి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నరేష్ ,శ్రీ శ్రీ, ఉలసాల రామచంద్రుడు, రాజుపాలెం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల భద్రతలో.. తల్లిదండ్రులుకు సామాజిక బాధ్యత

- భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



**కడప సిటీ, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ట్రాఫిక్ నిబంధనలతో పాటు.. తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యత వహించాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో జిల్లా రవాణా శాఖ డిటిసి మీరా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సభకు.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జనవరి 20 నుండి ఫిబ్రవరి 19 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలులో భాగంగా ఆ శాఖ అధికారులు నిర్వహించిన పలు అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో ముఖ్యంగా యువతలో మరింత అవగాహన పెరిగి ఉంటుందని విశ్వసించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన ప్రభుత్వ సూచనలపై ప్రజల్లో అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి రోజూ ఉదయం సంతోషంగా ఇంటి నుండి బయటకు వచ్చిన వ్యక్తి.. వారి విధులు ముగించుకుని.. సాయంత్రం తిరిగి అదే సంతోషంతో సురక్షితంగా ఇంటికి చేరుకోవాలన్నారు. రోడ్లపై మనం జాగ్రత్తగా వెళ్లడంతో పాటు.. ఎదుటి వ్యక్తి కూడా జాగ్రత్తగా వెళ్లేలా అవగాహనతో అడుగులు వేయాలన్నారు. రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే జరిగే అనర్థాలు, ప్రమాదాలు, ప్రాణ నష్టం.. తద్వారా కుటుంబంలో వ్యక్తులను కోల్పోతే ఎదురయ్యే పరిస్థితులను తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలియజేయాలన్నారు. పిల్లల్లో సామాజిక విలువలను నేర్పించినపుడే.. ప్రాణం విలువ తెలియడంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. క్రమశిక్షణ అలవడినపుడే రోడ్లపై విచక్షణతో వాహనాలు నడపడం జరుగుతుందన్నారు.ఆర్టీసీ బస్సులు ఎటువంటి ప్రమాదానికి కారణం కాకుండా బస్సులను నడపవలసిందిగా ఆర్టీసీ ఆర్.ఎం.ను ఆదేశించారు. జిల్లాలోని 22 లక్షల మంది ప్రజల ప్రయాణాలు సురక్షితంగా సాగాలనే ఆశయంతో.. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతోందన్నారు. డిటిసి మీరా ప్రసాద్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహన యజమానులు, వాహన డ్రైవర్లు, ప్రజలు విద్యార్థులకు రహదారి భద్రత, రోడ్ సైన్స్, మోటారు వాహనాల చట్టం 2019, మోటార్ ఇన్సూరెన్స్, గుడ్ సమరీటన్ లాస్, గుడ్ సమ్ రిటన్ అవార్డ్స్, రోడ్ సేఫ్టీ ఆడిట్ మొదలగు విషయాలపై వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించామ న్నారు. ప్రజా రవాణా వ్యవస్థలో డ్రైవర్లు మితిమీరిన వేగంతో, నిర్లక్ష్యంతో వాహనాలు నడపడం.. ఎంత ప్రమాదకరమో.. వివరిస్తూ.. గతంలో జరిగిన పలు సంఘటన లను ఉదహరిస్తూ అతి వేగం, ప్రమాదకరం అనే సందేశాన్ని తెలియజేసారు. నగర రహదార్లుల్లో ఎక్కడా కూడా అతివేగంతో వాహనాలు నడపడం, రోడ్లపై బైకుల విన్యాసాలు చేయడం వంటి సందర్భాలు కనిపించకూడదని, ఈ విషయంలో రహదారుల భద్రతా సమన్వయ కమిటీ అధికారులు కూడా కఠినంగా వ్యవహరించాలన్నారు. అనంతరం రహదారి భద్రత కోసం కృషి చేసిన అధికారులకు, సంస్థలకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించారు. రహదారి భద్రతపై రవాణా శాఖ వారు విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ , వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ, మరియు తృతీయ స్థానాలు పొందిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో.. ఆర్టీసీ ఈడి (జోన్-4) వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్.ఇ. మహేశ్వర్ రెడ్డి , ఆర్టీవో మురళీధర్, ఎం.వి.ఐ. విజయ్ భాస్కర్, ఏఎంవీఐలు లక్ష్మీ ప్రసన్న, అన్ని శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రవాణా శాఖ కానిస్టేబుల్స్, హోంగార్డ్స్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, డ్రైవర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు

- వైసీపీ ఎమ్మెల్యేలు అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?
- జిల్లాలో తెలుగుదేశం ఈసారి ఎలక్షన్లో విజయ ఢంకా మ్రోగిస్తుంది.
- టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

**కడప సిటీ, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

గత తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, ఇప్పటి వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై, వైసిపి ఎమ్మెల్యేలు చర్చకు సిద్ధమా అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి హామీలు నెరవేర్చలేదని తేల్చి చెప్పారు. పేదలు ప్రమాదవశాత్తు మరణిస్తే, చంద్రన్న బీమా, ఇన్సూరెన్స్ ద్వారా 5 లక్షలు ఇచ్చేదని, పండుగలు సంతోషంగా పేదలు జరుపుకోవాలని పండుగ కానుకలు ఇచ్చింది, రూ, ఐదు కే అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపింది చంద్రబాబే అని ఆయన గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పేదల సంక్షేమ పథకాలన్నీ నిలిపి వేసిందని, అన్నా క్యాంటీన్ పేరులో అన్నా అని ఉండడం, జీర్ణించుకోలేని జగన్ రాజకీయ కక్షతో అన్నా క్యాంటీన్లను రద్దుచేసి, కూల్చివేసి పేదలకు తీరని ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు. తెలుగుదేశం హయాంలో ఏర్పాటైన, పేదల ఇండ్లకు, రంగులు వేసి ఇవ్వకుండా ఉంచారన్నారు. పోలవరం ప్రాజెక్టు అతి ,గతి లేకుండా ఉందని, రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి పనులు చేశారా అని ఆయన ప్రశ్నించారు. యువతకు ఉద్యోగాలు రాక అసంతృప్తిలో ఉంటే, మహిళలు నిత్యావసర సరుకుల ధరలతోపాటు, ఇంటి పన్ను, నీటి పన్ను, విద్యుత్ చార్జీల పెంపు, చెత్త పన్ను చెల్లించలేక ఈ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి లేదు, ప్రజా సంక్షేమం విస్మరించిన వైసిపి ఎమ్మెల్యేల మాటలు అవధులు దాటి, హద్దు మీరిందని, ఆ పార్టీ ఎమ్మెల్యేల తీరుపై నిప్పులు చెరిగారు. అబద్ధపు హామీలు ఇచ్చిన జగన్, ఆ పార్టీ ఎమ్మెల్యేలను రానున్న ఎన్నికల్లో ప్రజలు సాగనంపడం ఖాయమని, జిల్లాలో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన జగన్, రాష్ట్రానికి, ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. దుర్మార్గపు పాలన



సాగించిన ఈ ప్రభుత్వం అంతిమ దశలో ఉందని, టిడిపికి అధికారం తప్పదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గోవర్ధన్, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై చేసిన దాడులను ఖండించాలి

**చీరాల, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

అనంతపురం జిల్లా రాప్తాడులో సీఎం జగన్ సభలో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడిని ఖండిస్తూ బాపట్ల జిల్లా చీరాలలో జర్నలిస్టులు సోమవారం ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతుగా చీరాల తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపారు. జర్నలిస్ట్ శ్రీకృష్ణ పై దాడికి పాల్పడిన వైసీపీ రౌడీ మూకలను వెంటనే అరెస్టు చేయాలంటూ నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ముందుగా పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రోడ్డు మార్గాన గడియార స్తంభం సెంటర్ చేరుకొని అక్కడ మానవహారం నిర్వహించారు. శ్రీకృష్ణ పై దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు. అనంతరం పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జర్నలిస్టులకి తోడుగా ప్రజా సంఘాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు అనంతరం చీరాల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కమలాకర్, దుర్గా ప్రసాద్, కొండ్రు




కిరణ్, సాయి, ప్రదీప్, చందు, బాషా, స్వతంత్రవాసు, దిలిప్, రాజేష్, నెహేమ్యా, సంగీతరావు, రత్నాహార్, ప్రకాష్, మహేష్, కోటేశ్వరరావు, బద్రి, గోపి, చినబాబు, కళ్యాణ్, నాగరాజు, పాల్ అశోక్, సుధాకర్, మరియు చీరాల టిడిపి యువ నాయకులు గౌరీ అమర్నాథ్ గజవల్లి శ్రీనివాసరావు, కౌతారపు జనార్ధన్, లావేటి శ్రీనివాస్ తేజ, కొమ్మనబోయిన రజిని, కర్పూరపు సుబ్బలక్ష్మి, నాగేశ్వరరావు, కిషోర్, బాలసుబ్రమణ్యం, బాబు, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు గుమ్మడి ఏసు రత్నం, షేక్ జిలాని, కొండయ్య, వసంతరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డులోని ఇన్చార్జ్ సుధా కృష్ణార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రచారం



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు పట్టణంలో వైసీపీ శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, కుమారుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి, వైసీపీ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గత 5 రోజులుగా సాగుతున్న ఈ ప్రచారంలో భాగంగా సోమవారం 3వ వార్డులో వార్డు ఇంచార్జ్ సుధాకృష్ణార్జున రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం సాగించారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా రాచమల్లును, ఎంపీగా అవినాష్ రెడ్డిని, సీఎంగా మరోసారి జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, 3వ వార్డు ఇంచార్జ్ సుధాకృష్ణార్జున రెడ్డి, ఏపీపీఎస్సీ బోర్డు మెంబరు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు గాండ్ల నారాయణ స్వామి, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇస్మాయిల్‌కు షేక్ ఫాతిమా అవార్డు అందజేత




**యర్రగొండపాలెం, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

యర్రగొండపాలెంకు చెందిన ముస్లిం యూత్ సొసైటి అధ్యక్షు డు షేక్ ఇస్మాయిల్ కు భారతదేశపు తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమం ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. షేక్ ఇస్మాయిల్ ముస్లిం యూత్ సొసైటి ద్వారా సుమారు 1500 మందికి రక్తదానం చేయించడంతో పాటు ఆపదలో ఉన్న వారిని అన్ని రకాలుగా ఆదుకోవడంతో ముందున్నారు. అందుకు గాను ఈ అవార్డు దక్కింది.

## దారపనేని సౌజన్యంతో గంగమ్మ తల్లి దేవస్థానానికి 333116 విరాళం



**కనిగిరి, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని నక్కల గండి గంగమ్మ తల్లి దేవస్థానం నిర్మాణం కొరకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర ఆధ్వర్యంలో 3 లక్షల 33 వేల 116 రూపాయలు సేకరించారు. బోయిళ్ల నారాయణరెడ్డి 75000, పామూరు ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ 50 వేలు, బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా 50000, సిద్ధమూర్తి నారాయణరెడ్డి 40000, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి 35000, గోను చంద్రశేఖర్ రెడ్డి 25000, యర సింగ్ రాయుడు 25000, పోక నాయుడు బాబు 10116, మల్లే రాహుల్ యాదవ్ 10116, పచ్చావా వెంగయ్య 10116 విరాళంగా అందజేశారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య,(బొజ్జయ్య) పెదమాల కొండయ్య (పెద్దాయన) మానం మల్లికార్జునరావు, మానం కొండలరావు, దారపనేని రాజా, గడ్డం వెంకటరత్నం, పచ్చావా వెంగయ్య సమక్షంలో సేకరించిన విరాళాలను దారపనేని చంద్రశేఖర్ అందజేశారు.

## మోదీ, జగన్ పార్టీలను గద్దెదించండి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి



**కడప సిటీ, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి విజయ జ్యోతి మాట్లాడుతూ, మన దేశం కుల మతాలకు అతీతం అయిన లౌకిక రాజ్యం. హిందూ, క్రైస్తవులు, ముస్లింలు అనే తేడా లేకుండా సుభిక్షంగా నివసిస్తున్న భారతదేశం, మోదీ పాలనలో భద్రత లేకుండా పోతోంది. ఇచ్చిన హామీలు ఏ మాత్రం నెరవేర్చకుండా మోది ప్రభుత్వం మోది గ్యారంటీ, మోదీ గ్యారంటీ అని ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదం. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ,ఏటా 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని, పెట్రోల్ డీజిల్ ధరలు లీటరు కు 35 రూపాయల కన్నా తక్కువ ఇస్తామని, ప్రతి ఖతాలో 15 లక్షల రూపాయలు వేస్తామని మోసగించిన ఈ 5 సంత్సరాలలో ఒక్కసారైనా ప్రశ్నించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ము లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని నిషేధిస్తామని ఇచ్చిన హామీ మరచి నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు అమ్ముతూ ప్రజల ప్రాణ, దనాన్ని దోచుకుంటున్నారన్నారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం కాని, అటు కేంద్ర ప్రభుత్వం కాని ప్రజలకు హాని కరంగా మారాయి. కాబట్టి ప్రజలు ఆలోచించి ప్రత్యేక హోదా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి తమను తాము రక్షించుకోవాలని ,ఓటరు యొక్క విలువను కాపాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్. డి. విజయజ్యోతి కోరారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న 5 మంది అరెస్ట్



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

ఎర్రగొండపాలెం మండలం మిల్లంపల్లి టోల్ ప్లాజా వద్ద అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లు 5మందిని అరెస్ట్ చేసిన సంఘటన ఆదివారం జరిగింది. సెబ్ సిఐ పి. నాగేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు రెండు కార్లలలో ఇతర రాష్ట్రాల మద్యం తీసుకెళు తుండగా వాహనాలను తనిఖీ చేయడంతో 8 మద్యం బాటిళ్లు 30 బీర్ బాటిల్లు స్వాధీనం చేసుకొని రెండు కార్లు సీజ్ చేసి ఐదు మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సెబ్ ఏస్. ఐ మోహన్ సిబ్బంది ఉన్నారు.

## పార్టీ ఆదేశం మేరకే కొండపి బరిలో ...

**వలస పక్షిని కాదు వైఎస్ఆర్ సీపీ సైనికుడిని**



**కొండేపి, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

పార్టీ తమ కార్యకర్తలను ఎక్కడినుంచి అయిన పోటీకి నిలుపుతుంది..గొడవలు వర్గభేదాలు లేవు మాది వైయస్ర్ఆర్సిపి కుటుంబం.. రాబోయే ఎన్నికల్లో పార్టీ మాదిగలకు అవకాశం ఇచ్చింది. ఎస్సీ సామాజిక వర్గం సమైక్యంగా వై ఎస్ ఆర్ సి పి కి సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. సింగరాయకొండ మండల జర్నలిస్ట్ లతో మనసు విప్పి తమ అభిప్రాయాలని పంచుకున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి సమన్వయకర్త ఆదిములపు సురేష్. క్రమశిక్షణ గల పార్టీ కార్యకర్త గా వై ఎస్ ఆర్ సి పి కుటుంబ సభ్యుల సహకారం సమన్వయం తో అభివృద్ధి ప్రధానంగా కొండపి నియోజకవర్గానికి పార్టీ పంపిన సైనికుడికి వర్గ, ముఠా,కుల భేదాలు లేకుండా మద్దతు ఇవ్వాలని కొండపి నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి సమన్వయ కర్త ఆది మూలపు సురేష్ కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ లో కీలకంగా భాద్యతలు నిర్వహిస్తున్న వృత్తి జర్నలిస్ట్ లతో సింగరాయకొండ లోని తన విభేదాలు, గొడవలు లేవని తమది ఒకే కుటుంబం అని స్పష్టం చేశారు. ప్రతి పక్షం పని గట్టుకుని తన పై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ పార్టీ ఆదేశాలతో పార్టీ సైనికుడిగా కొండపి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తు అభివృద్ధి ధ్యేయంగా రావడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గం ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించారని గతం లో తమ పార్టీ రెండు పర్యాయాలు మాల సామాజిక వర్గానికి అవకాశం ఇచ్చిందని ఈ సారి సోదర సామాజిక వర్గం మాదిగ కి అవకాశం కల్పించిందని ఆ నేపథ్యం లో పార్టీ తనని ఇక్కడికి పంపడం జరిగినట్లు ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో నియోజక వర్గంలోని మాల సామాజిక వర్గానికి చెందిన సోదరులు మాదిగ సామాజిక వర్గానికి చెందిన తనకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కొండపి నియోజకవర్గం నుండి తన ను గెలిపించాలని కోరారు.

## కొండేపిలో తెలుగుదేశం హవా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీడి టిడిపిలో చేరికలు



**కొండేపి, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

సోమవారం సింగరాయకొండ లోని పాకల పంచాయతీలో గల పోతయ్య పాలెం లోపల పలువురు వైయస్ఆర్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది వాయల చిరంజీవి ప్రభాకర్ కటారి భార్గవ్ కటారి అరవింద్ కోదూరి నాగరాజు చంచం చిట్టిబాబు కుర్ర గోపి కోదూరి రామాంజనేయులు ఆయన వసంత కుమార్ ఆయన రవితేజ చంచం గణేష్ వాయాల అశోక్ చందన 25 కుటుంబాలు సిద్దయ్య రాయలసీను ముత్యాల యానాది ఖాతారావు సమీక్షలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది మండల పార్టీ అధ్యక్షుడు వేల్పులు సింగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ స్వామి మనస్పూర్తిగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## యర్రగొండపాలెంలో టిడిపి ఆధ్వర్యంలో హోరెత్తిన బీసీ నినాదం




**యర్రగొండపాలెం, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

యర్రగొండపాలెం పట్టణంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమం అట్టహాసంహా జరిగింది. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, జిల్లా వాల్మీకి సాధికార సమితి కన్వీనర్ నల్లబోతుల రమాదేవి పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్, సర్దార్ గౌతు లచ్చన్న, మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేశారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగించారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ లకు ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రతి ఒక్కరికి అన్యాయమే జరిగిందని తెలిపారు. చంద్రబాబు హయాంలోనే బీసీలకు న్యాయం చేకూరిందని తెలిపారు. బీసీలందరు చంద్రబాబు వెంటే ఉన్నారని, టిడిపి బీసీల పార్టీ అని అందరూ ఏకమైే చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని ఎరిక్షన్ బాబు కోరారు. కార్యక్రమంలో బీసీ నాయకులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛానల్ కెమెరా మెన్ పై దాడి అమానుషం

**ప్రకాశం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

జర్నలిస్టు లపై దాడి అమానుషం అని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు గుడివాడ బాబ్జి విచారం వ్యక్తం చేశారు అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం రోజున జరిగిన సిద్ధం సభ కవరేజ్ కోసం వెళ్లిన ఒక ఛానల్ కెమెరామెన్ కృష్ణపై రెచ్చిపోయి వైసీపీ అభిమానులు రెచ్చిపోయి మూకుమ్మడిగా చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది అత్యంత హేయమైన చర్య అని,ఇంత అమానుషంగా ప్రవర్తించి దాడి చేయడం నీచమైన,దుర్మార్గమైన చర్య అని ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డారని, ఆయనకు మా తరపున మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని ఈ హేయమైన చర్యకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాలు మానవ హక్కుల కమిషన్ ఈ విషయమై తగువిధంగా స్పందించి సహకరించాలని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు గుడివాడ బాబ్జి కోరారు.

# కాపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

**చీరాల, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

జనసేన పార్టీ నేత రావూరి బాలాజీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాపు సేవా ట్రస్ట్ సామాజిక సేవలు ప్రశంసనీయమని నేటి యువతకు స్ఫూర్తిదాయకమని చీరాల చుట్టు ప్రక్కల ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు రావూరి బాలాజీ మాట్లాడుతూ...స్వర్గీయ రావూరి వెంకటసుబ్బయ్య,మీనాక్షమ్మల జ్ఞాపకార్థం చీరాల కాపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీమతి డొక్కా సీతమ్మ,పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కార్తీక పౌర్ణమి నాటి నుంచి ఇప్పటివరకు 12వ వారం నిరంతరం నిర్వహిస్తున్న అల్పాహారం మరియు అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలో ని దండే కాలనీ నందు సుమారు 250 నుంచి 300 మందికి ట్రస్ట్ వ్యవస్థాపకులు రావూరి వెంకటేశ్వర్లు,కోటేశ్వరమ్మ నిర్వహణలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసైనికులు సమిష్టి కృషితో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని అన్నారు.పేద ప్రజలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం విజయవంతమైనది అని తెలిపారు.అనంతరం కాపు సేవా ట్రస్ట్ సేవలను ప్రశంసిస్తూ నిర్వాహకులను జనసైనికులను పేద ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలోజనసేన నాయకురాలు కారంపూడి పద్మిని,తదితరులు పాల్గొన్నారు.



## అనాథ చిన్నారుల 130 కుటుంబాలకువింగ్స్ సేవా సంస్థ ద్వారా సహాయం




**ప్రకాశం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

వింగ్స్ సేవా సంస్థ ద్వారా 130 అనాథ చిన్నారుల కుటుంబాలకు సాయం అందించారు. దర్శి మండలం టీఎస్ పురంలో సోమవారం 130 మంది అనాథ బాలబాలికల కుటుంబాలకు ఒంగోలు వింగ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ చింతపల్లి రామకృష్ణ, కోశాధికారి డాక్టర్ చింతపల్లి ఉదయ జానకి లక్ష్మి చేతుల మీదుగా నిత్యవసర సరుకులైన బియ్యం కందిపప్పు, చింతపండు, ఆయిల్ ప్యాకెట్ పంపిణీ చేశారు. ప్రెసిడెంట్ రామకృష్ణ మాట్లాడుతూ చిన్నారులకు ప్రతి నెలా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని మా సంస్థ ద్వారా ప్రతి నెల బాపట్ల చిన్నగంజాం వేటపాలెం ఒంగోలు ప్రాంతాల్లో కుటుంబాలు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కోశాధికారి ఉదయ జానకి లక్ష్మి మాట్లాడుతూ నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ గుడివాడ బాబ్జి సెక్రటరీ భూషణ్ రావు వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు వింగ్స్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల గురించి అవగాహన కార్యక్రమం

**డీఎస్పీ పి. ప్రసాదరావు**





**చీరాల, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

బాపట్ల జిల్లా ఎస్పీ ఒకల్ జిందాల్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి పి. ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం చీరాల విఆర్ఎస్ అండ్ వై ఆర్ ఎన్ కళాశాల ఆడిటోరియంలో బాపట్ల జిల్లా చీరాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులకు సిబ్బందికి సార్వత్రిక ఎన్నికల విధులు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ పి. ప్రసాదరావు మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనల గురించి ఎన్నికలకు ముందు ఎన్నికల రోజున తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ పాటించాలని ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిష్పాక్షపాతంగా బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునేలా శాంతి భద్రతలను పరిరక్షించాలన్నారు.బ్యాలెట్ పేపర్లు ఈవీఎం అండ్ వివిపిఏటి ఇతర పోలింగ్ మెటీరియల్ కు పటిష్ట భద్రత ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల వద్ద తగిన సౌకర్యాలు కల్పిస్తూ భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.గత ఎన్నికలలో నేరాలకు పాల్పడిన వారిపై చెడునడత కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచాలని అన్నారు.నగదు, మద్యం,అక్రమ రవాణాను అరికట్టుటకు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టాలన్నారు.ప్రతి ఒక్కరు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చీరాల వన్ టౌన్, టూ టౌన్, రూరల్,ఇంకొల్లు అద్దంకి టౌన్, అద్దంకి రూరల్ సిఐలు పి. శేషగిరిరావు,కే.సోమశేఖర్,ఎన్. సత్యనారాయణ,బి. శ్రీనివాసరావు ,పి.కృష్ణయ్య,ఏ శివరామ కృష్ణారెడ్డి,లు సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడినీ ఖండిస్తూ ఏపీడబ్ల్యూజేఆధ్వర్యంలో నిరసన

**సూళ్లూరుపేట ప్రతినిధి,ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

అనంతపురం జిల్లా రాప్తాడు లో సిద్ధం సభ కవరేజ్ కి వెళ్ళిన పత్రికా విలేకరులు ఫోటో జర్నలిస్ట్ కృష్ణ పై దాడి చేయడం పిరికిపందల చర్య అని ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గం జర్నలిస్టులు గాంధీ పార్క్ వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఏపీడబ్ల్యూజే వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెస్ రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏం.ఎస్ రెడ్డి మాట్లాడుతూ వృత్తి రీత్యా విధులు నిర్వహిస్తున్న అతనిపై దుర్మార్గంగా దాడి చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతుంది : శ్యావల మౌలాలి

**పామూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**పామూరు, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

వైయస్ షర్మిల ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ కి పార్టీ పూర్వ వైభవం రావడం ఖాయమని పామూరు మండల కాంగ్రెస్ పార్టీ కి నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన శ్యావల మౌలాలి తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సభ్యులు హల్లోజి మస్తాన్ సమక్షంలో పామూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శ్యావల మౌలాలికి నియామక పత్రం అందజేశారు. అనంతరం మౌలాలి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల బాధ్యతలను అప్పగించిన పార్టీ అధినాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణని కలిసిన ఆకుపాటి

**పామూరు, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

రాష్ట్ర కాపు జేసి నాయకులు ఆకుల రామకృష్ణ గారిని కోనసీమ జిల్లాలోని గోపాలపురం గ్రామం లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా పామురు పట్టణ రెండో ప్రదేశిక ఎంపిటిసి సభ్యులు కాపు యువ నాయకులు ఆకుపాటి వెంకటేష్ మిత్ర బృందం కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు పెంచికల రామకృష్ణ పుప్పాల రామ్మూర్తి నాయుడు బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి భరోసా - ఇంచార్జి దద్దాల




**కనిగిరి, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

బాధల్లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్యమంత్రి కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు పార్టీ కార్యాలయంలో సోమవారం కనిగిరి మండలం వెంకటేశ్వరపురం కు చెందిన బుద్ధి సుబ్బులు కు 50,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ప్రతి పేదవాడికి మంచి వైద్యం అందించాలని దృక్ సంకల్పంతో జగనన్న అడుగులు వేస్తున్నారని ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, ప్రకాశం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీమతి రాజి రెడ్డి సిద్ధారెడ్డి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## అలసత్వం వహిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటా తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మి




**గూడూరు, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ పాల్గొన్నారు పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలను కలెక్టర్కు తెలియజేశారు సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు దివ్యాంగుడు ట్రై సైకిల్ కావాలని కలెక్టర్ తెలియజేయగా వెంటనే తిరుపతి నుండి ట్రై సైకిల్ పంపించాలని కలెక్టర్ ఆదేశించారు సమస్యలు తెలియజేసిన వారికి వెంటనే రసీదులు అందజేశారు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో స్పందన కార్యక్రమం లో పాల్గొనడం జరిగిందని ఎక్కువగా భూ సమస్యలు తెలియజేశారని ప్రభుత్వ పథకాలన్నీ సక్రమంగా ప్రజలకు వస్తున్నాయని తెలిపారు భూ సమస్యలను త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఎక్కడైనా భూ వివరాల నమోదులో అధికారులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు 18 సంవత్సరాలు వయసు నిండిన వారు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు ఆయన వెంట ఆర్డిఓ కిరణ్ కుమార్, రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి డివిజన్ లోని అన్ని మండలాల తాసిల్దార్లు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు .

## ఫ్యాను రెక్కలు విరిచేందుకు ప్రజలుసిద్ధం

- **చీరాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎం ఎం కొండయ్య**

**చీరాల, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మద్దులూరి మాలకొండయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ...అనంతపురం జిల్లా రాప్తాడు లోని సిఎం జగన్ సభలో జర్నలిస్ట్ శ్రీ కృష్ణ పై దాడిని ఖండించారు.సిద్ధం సభల్లో జగన్ చెప్పే మాటలన్నీ శుద్ధ అబద్ధాలు అశుద్ధాలని ఆరోపించారు.అవినీతి,అక్రమాలు,హత్యా రాజకీయాలతో రాష్ట్రాన్ని రావణ కష్టంగా మారుస్తున్నా రన్నారు.ఫ్యాను పార్టీ రెక్కలు విరగదీసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంసపాలనో ప్రజలు గమనిస్తున్నారని,జగన్ సభలు పెట్టి చెప్పవలసిన అవసరం లేదన్నారు.బూటకపు ప్రసంగాలతో అబద్ధాల అంకెల గారడి చేయడం కాదు దమ్ముంటే వైసీపీ చేసిన అభివృద్ధి పై బహిరంగ చర్చకు రావాలని కొండయ్య వైసీపీ నాయకులకు సవాల్ చేశారు.ఎవరి పాలన స్వర్ణ యుగము ఎవరి పాలన రాతియుగం ప్రజలు నిర్ణయిస్తారని వైసిపి గుండాలు సభలు పెట్టి చెప్పనవసరం లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఎవరేం చేశారో చర్చించే దమ్ము వైసీపీ నాయకులకు ఉంటే చర్చకు మేము సిద్ధమన్నారు. 2019లో జగన్ కు ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్స్ చివరి చాన్స్ అవుతుందని కొండయ్య ఎద్దేవా చేశారు.ఓటమి భయంతో జగన్ 77 మందిని మడత పెట్టారని మిగిలిన వాళ్ళని 50 రోజుల్లో జనం మడత పెడతారన్నారు. చంద్రబాబు పేరు చెప్తే దళితులకు ఇచ్చిన సభ ప్లాన్ నిధులు,ఇన్నోవా కార్లు,నిరుద్యోగ భృతి,లక్షన్నర టీచర్ పోస్టులు,రైతు రుణమాఫీ,అన్నదాత సుఖీభవ,పసుపు కుంకుమ సంక్షేమ పథకాలు గుర్తువస్తాయన్నారు.జగన్ పేరు చెబితే గొడ్డలి వేటులు,కోడి కత్తి డ్రామాలు,ప్రభుత్వ టెర్రరిజం,ల్యాండ్ సాండ్ వైన్ మాఫియా,పన్నుల బాదుడు,హత్య రాజకీయాలు గుర్తొస్తాయన్నారు.ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి రైతులకు ఇన్పుట్ సబ్సిడీలు ఎత్తివేసిన జగన్ కు రాయలసీమలో సభ పెట్టే నైతిక అర్హత లేదని కొండయ్య దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో కౌతరపు జనార్ధన్,గంజి పురుషోత్తం,బొగ్గుల పార్థసారథి, గజవల్లి శ్రీనివాసరావు,శ్రీనివాస్ తేజ,రమేష్,సయ్యద్ బాబు,పులిపాటి శేఖర్, శామ్యూల్, రామయ్య, మోహన్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆట పాటలతో విద్యా బోధన అందించాలి

**కోట మండల విద్యాశాఖాదికారి దారా.మస్తానయ్య**

**కోట, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

ఆట పాటలతో విద్యా బోధన అందించాలని మండల విద్యాశాఖాధికారి దారా.మస్తానయ్య అన్నారు.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని ఉత్తమనెల్లూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ స్కూల్ ను ఎమ్ ఈ ఓ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా పిల్లలు అందిస్తున్న మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని,ఆయా రికార్డులను, ఉపాధ్యాయులు,విద్యార్థుల యొక్క రిజిస్టర్ లను పరిశీలించారు.అదేవిధంగా విద్యార్థులు బోధన అభ్యసన ప్రక్రియ ఎలా ఉందో పరిశీలించడమే కాకుండా ఆట పాటలతో విద్యాభివృద్ధి మెరుగుపడేలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులుకు తెలియజేశారు.ఈ క్రమంలోనే విద్యార్థుల ద్వారా ప్రత్యక్షంగా ఆటపాటలతో సాధన చేయపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన,విద్యార్థులు ఉన్నారు.

# విజన్ ఉన్ననాయకుడు చంద్రబాబు -పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తా!

- టీడీపీ సీనియర్ నేత రేవు శ్రీను
- కోటిపల్లిలో శ్రీను ఆధ్వర్యంలో టీడీపీ బారీగా చేరికలు.
- టిడిపి ఇన్చార్జి సుబ్రహ్మణ్యం తో కోటిపల్లో గ్రామంలో విస్తృతంగా పర్యటన.
- టిడిపి కండువాలతో సత్కరించిన పార్టీలోకి ఆహ్వానం.

**రామచంద్రపురం, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని అలాంటి నాయకుడు ప్రస్తుత పరిస్థితిల్లో రాష్ట్రనికి ఎంతైనా అవసరమని తనవంతు ప్రయత్నంగా రామచంద్రపురం నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని టీడీపీ సీనియర్ నేత పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) అన్నారు.ఈమేరకు రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండల పరిధిలోని కోటిపల్లి గ్రామంలో రేవు శ్రీను ఆధ్వర్యంలో వందలాది మంది వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం తెలుగుదేశంపార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ కండువాలు వేసి, వారిని సాదరంగాఆహ్వానించి సత్కరించారు. కోటిపల్లి కోట, కోటిపల్లి గ్రామంలో ఎస్సీ పేట, కుంబాలపేట బీసీ ఏరియా తదితర గ్రామాల్లో రెడ్డి సుబ్రహ్మణ్యంతో టీడీపీ నాయకులు పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సదర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని, రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే ఒక్క చంద్రబాబునాయుడు , పవన్ కళ్యాణ్ తెలుగుదేశం,జనసేన ఉమ్మడి ప్రభుత్వం తోనే సాధ్యం మౌతోందని అన్నారు. అనంతరం రేవు శీను మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు చేసిన కార్యక్రమాలు నచ్చి పార్టీ చేరడం జరిగిందన్నారు.తాను సుమారుగా ముప్పై సంవత్సరాలుగా టీడీపీలో పనిచేసాననీ ఎనాడూ పదవిని ఆశించలేదని చెప్పారు.అధిస్టానం టికెట్ ఎవరికి ఇచ్చిన, జనసేన, టిడిపి పొత్తులో భాగంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని శ్రీను స్పష్టం చేశారు.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు పప్పుల గవర్రాజు, కోటిపల్లి ఉప సర్పంచ్ తమ్మా చిన్న, ఎర్రంశెట్టి వీరభద్రరావు, తెలుగుదేశం, జనసేన పార్టీల ముఖ్యనాయకులతో పాటు బారీ ఎత్తున పార్టీ శ్రేణులు ,అదిక సంఖ్యలోపాల్గొన్నారు.



## విలేకరులపై దాడి ప్రజాస్వామ్యం పై దాడి

**తీవ్రంగా ఖండించిన మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ చంచల బాబు యాదవ్**



**ఉదయగిరి/దుత్తలూరు ఫిబ్రవరి 19 (శ్రీ చక్ర) :**

దుత్తలూరు మండలంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై పత్రిక ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై వైసిపి కార్యకర్తలు దాడి చేయడం పై ఖండిస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సీనియర్ నాయకులు ,మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన ఆదివారం నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపూర్ జిల్లా రాప్తాడు లో జరిగిన సిద్ధం సమావేశంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సభ దృశ్యాలను చిత్రీకరిస్తున్న పత్రిక ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై వైసీపీ కార్యకర్తలు సామూహికంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచినందుకు తీవ్రంగా ఖండిస్తూ ఇది ప్రజాస్వామ్యం పై దాడిగా అభివర్ణించారు. ప్రజా స్వామ్యంలో పత్రిక విలేకరులపై దాడి చేయడం వైసిపి నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో పత్రిక విలేకరుల పైన దాడులు జరిగితే ఈ ప్రభుత్వం పతనం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న దుత్తలూరు మాజీ ఎంపీపీ శ్రీ కుర్తి రవీంద్రబాబు టిఎన్ఎస్ నాయకులు మహేష్, కృష్ణయ్య, రమణారెడ్డి, శ్రీకాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్ట్ కృష్ణ పై దాడి అమానుషం !

- తీవ్రంగా ఖండించిన మండల కన్వీనర్ మావిళ్ళపల్లి ఓంకార్

**ఉదయగిరి/కొండాపురం, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**



అనంతపురం సిద్ధం భహిరంగ సభలో ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైకాపా కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము అని మండల కన్వీనర్ మామిళ్లపల్లి ఓంకార్ అన్నారు.జర్నలిస్టుగా తమ వృత్తి ధర్మంలో భాగంగా రాజకీయ బహిరంగ సభలలో పాల్గొంటారు. జర్నలిజం వారి వృత్తి ,. దానిని రాజకీయ కోణంలో చూడడం దుర్మార్గం.ఈ దాడులు ప్రజాస్వామ్యం దేశంలో పత్రిక స్వేచ్ఛ ను హరించడమే.రాష్ట్రంలో ఈ అరాచక ప్రభుత్వంలో వైసిపి పార్టీ ఓటమిని జీర్ణించుకోలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

## ఏలూరు అభివృద్ధి కావాలంటే బిజెపి ఎంపీ గెలవాలిబీ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్


**దెందులూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**



ఏలూరు అభివృద్ధి బిజేపితోనే సాధ్యమని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం సోమవారం పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. పెదపాడు, కొత్తూరు, వేంపాడు వట్లూరు గ్రామాలలో పర్యటించారు.బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో అలరించారు. సినీ గాయని గాయకులు వినూత్న, అరుణ్ కౌండిన్య లు పాడిన పాటలు స్థానికులల్లో ఉత్సాహాన్ని నింపాయి. పుష్కలంగా వనరులు ఉన్న ఏలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థి ఏలూరు నుంచి గెలిస్తేనే సాధ్యమని, నిస్వార్ధంగా సేవా గుణం ఉన్న గారపాటి చౌదరిని ఏలూరు ఎంపీగా గెలిపిస్తే అవినీతి లేని అభివృద్ధి చేస్తారని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గం గుమ్మడి చైతన్య, సత్యనారాయణ, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగులు నింపిన నవరత్నాలు..

- జగన్ మాట ఇచ్చాడు..చేసి నిరూపించాడు
- 6 కోట్ల 87 లక్షలు రుణమాఫీ




**చింతూరు, ఫిబ్రవరి19(శ్రీచక్ర):**

గాయం విలువ తెలిసిన వాడే సాయం చేస్తాడు అన్నట్టుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి వాటిని సంక్షేమ పథకాలుగా మలిచారు అని,అవి ఇప్పుడు నిరుపేద ముఖాలలో చిరునవ్వులు నింపాయి అని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ అన్నారు.సోమవారం చింతూరు లోని పాత హాస్పిటల్ ఆవరణలో జరిగిన వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో ధనలక్ష్మి,అనంత ఉదయభాస్కర్ పాల్గొన్నారు.చింతూరు సర్పంచ్ కారం.కన్నారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ మాట్లాడారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో ప్రజలు సోమరిపోతులు అవుతున్నారని,నవరత్నాలు కావు నవ మోసాలు అని చంద్రబాబు నాయుడు విషం చిమ్ముతున్నారని ధనలక్ష్మి, అనంతబాబు లు ఎద్దేవా చేశారు.కానీ నవరత్నాలు అవి పేదల ఇళ్లల్లో సంక్షేమ వెలుగులు నింపే ఆశా కిరణాలు అని ప్రతి ఒక్కరు గుర్తించడం జరిగింది అన్నారు.డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చాడు..చేసి నిరూపించాడు అని అన్నారు.చింతూరు మండలంలో డ్వాక్రా మహిళల రుణం 6 కోట్ల 87 లక్షల రూపాయలను నాలుగు దఫాలుగా తీర్చడం జరిగిందని తెలిపారు.రుణమాఫీ వలన డ్వాక్రా మహిళల కుటుంబాల్లో వెలుగులు నిండాయి అని అన్నారు.పేద కుటుంబాలు ప్రధానంగా వైద్యం,విద్య కారణంగా అప్పుల పాలు అవుతున్నారని,అందుకే జగన్మోహన్ రెడ్డి వైద్యం, విద్యలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని అన్నారు.వైద్యం, విద్య వ్యవస్థలో మార్పులు తేవడంతో పేద కుటుంబాల్లో అప్పులు బాధ లేకుండా ఆనందంగా జీవనం సాగిస్తున్నారని అన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను చూశారని ఆ కష్టాలను నవరత్నాలు పథకాల ద్వారా పేదలను కష్టాల కడలి నుంచి గట్టెక్కించారని అన్నారు.మళ్ళీ ఎన్నికలు వస్తుండడంతో చంద్రబాబు నాయుడు దొంగ పథకాలుతో మరోసారి ప్రజలను మోసగించడానికి ముందుకు వస్తున్నారని అన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలనలో కులం,మతం,పార్టీ చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు.చంద్రబాబు నాయుడు పాలనకు, జగన్మోహన్ రెడ్డి పాలనకు వ్యత్యాసం గమనించాలని కోరారు.ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు నాయుడు ఇచ్చే హామీలకు మోసపోవద్దని సూచించారు.జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్క కుటుంబానికి మేలు జరిగిందని అన్నారు.వైయస్సార్ ప్రభుత్వంలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు మళ్లీ వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమల, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి,వైస్ ఎంపీపీలు సుధాకర్ (చిన్ని), అర్జున్,కో ఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, కోట్ల.కృష్ణ,సర్పంచులు, ఎంపీటీసీలు,వైఎస్ఆర్ క్రాంతి పథం ఏపీడి శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎంలు,సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ పై దాడి అమానుషం

**నియోజకవర్గ మైనార్టీ బిసి సంఘ అధ్యక్షులు యాట్ల**

**రామచంద్రపురం, ఫిబ్రవరి19(శ్రీచక్ర) :**

అనంతపురం జిల్లా లోఒక పత్రికా ఫోటో గ్రాఫర్ బెస్త కృష్ణ పై దాడి అమానుష మని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు.ఈమేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం సీఎం సభకు కవరేజ్ కి వెళ్ళిన ఫోటో జర్నలిస్ట్ తన వృత్తిలో భాగంగా ఫోటోలు తీస్తున్న బెస్తా సామాజిక వర్గం సంప్రదాయ మత్స్య కారుడు. బెస్త కృష్ణ పై దాడి చేయడం అమానుషం కావున తక్షణం దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని. అదే విధంగా జర్నలిస్ట్ లను ప్రతీ ఒక్కరూ గౌరవించాలే తప్ప వారిపై దాడిచేయడం తగదన్నారు దాడి చేసిన వారిని చట్ట రిత్యా శిక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక జీఓ జారీ చెయ్యాలని ఈసందర్భంగా యాట్ల డిమాండ్ చేశారు.

## రేపు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

**చింతూరు, ఫిబ్రవరి19(శ్రీచక్ర):**

చింతూరులోని ఏపీ ఇపిడిసిఎల్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు చింతూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మలాకి తెలిపారు.ఫోరమ్ చైర్మన్,విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ విద్యుత్ వినియోగదారుల పరిస్కార వేదిక నిర్వహించడం జరుగుతుంది. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే ఈ కార్యక్రమంలో పరిష్కరించుకోవచ్చని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## ఎన్నికల ప్రచారానికి బందనపూడి సర్పంచ్ తనయుడు నాగేంద్ర చైతన్యరథం వితరణ !

- కోటిపల్లిలో పూజలు నిర్వహించి ప్రారంభించిన సర్పంచ్ తిరుమలవేణి.
- సూర్యప్రకాష్ గెలుపే లక్ష్యంగా 15 లక్షల విలువైన చైతన్య రథం అప్పగింత.



**రామచంద్రపురం, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రామచంద్రపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూర్యప్రకాష్ గెలుపే లక్ష్యంగా బందనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు నాగేంద్ర ఎన్నికల ప్రచారంలో వినియోగించుకొనేందుకు 15 లక్షల విలువైన చైతన్యరథం అందజేశారు.ఈమేరకు సోమవారం అన్ని హంగులతో తయారు చేసిన ఈచైతన్యరథానికి కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలోగల శివాలయం వద్ద శాస్త్రోత్తంగా పూజలు నిర్వహించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులుతో చైతన్యరథాన్ని అట్టహాసంగా ప్రారంభోత్సంచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ విచ్చేసారు. ఈచైతన్యరథంతో పాటు మరో రెండు ప్రచార రథాలకు శివాలయంలో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించగా "సూర్య ప్రకాష్ " కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.అనంతరం కోటిపల్లి గ్రామం నుండి గంగవరం గ్రామం వరకు ఇక్కడకు బారీఎత్తున చేరుకున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు బైక్ ర్యాలీతో ఎన్నికల ప్రచార ర్యాలీని ప్రారంభించారు .దారిపోడువునా పార్టీ శ్రేణులు నినాదాలు చేసుకుంటూ ఉత్సాహంగా బైకుర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జెడ్పీటీసిలు ఓబులనేని వరలక్ష్మి ,వనుం వెంకటసుబ్బారావు , మెర్నీడి వెంకటేశ్వరరావు , మండల అధ్యక్షులు పంపన నాగమణి సుబ్బారావు , అంబటి భవాని , మాత భారతి మురళి , మార్కెట్ యార్డ్ చైర్మన్ పండుల గోవిందరాజు , డిసిఎమ్మెస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాసరావు , వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

**సూర్యప్రకాష్ గెలుపే లక్ష్యంగా చైతన్య రథం అందజేత..**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ గెలుపే లక్ష్యంగా దుబాయ్ లో ఉన్న తనకుమారుడు నాగేంద్ర ఈచైతన్యరథాన్ని అన్ని హంగులుతో సిద్ధం చేయడం జరిగిందని ఈరోజు నాగేంద్ర కోరిక మేరకు తన చేతులతో అదంజేయడంజరిందని బందనపూడి సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ అన్నారు.సుమారు 15లక్షల విలువైన చైతన్యరథం డ్రైవర్ తోసహ మొత్తం మేంటినెస్ తామే చూసుకోవడం జరుగుతోందన్నారు. దీంతో నాగేంద్ర వైఎస్సార్ పార్టీ అభ్యర్థి సూర్యప్రకాష్ గెలుపు కోసం తనవంతుగా ఈచైతన్యరథాన్ని అందజేయడంపై నియోజకవర్గంలో పలువురు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఈసందర్భంగా అభినందించారు.

## రాప్తాడులో జర్నలిస్టుపై దాడి అమానుషం: మాజీ ఎమ్మెల్యే చింతమనేని

**దెందులూరు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**

సిద్ధం సభ విజయవంతం కాకపోవడంతో , వాస్తవాలు బయటకి వెళ్తాయనే భయంతోనే మీడియా పై వైసిపి నాయకులు దాడులు చేశారని మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరులో జరిగిన సిద్ధం సభలో సైతం మీడియాపై వైసిపి అల్లరి మూకలు దాడులు చేశారని, అది మరువక ముందే రాప్తాడు ఘటన జరిగిందని సీఎం సభలోనే మీడియాపై ఇలాంటి దాడులు జరగటం అంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంత ఘోరంగా ఉన్నాయో ప్రజలు చూస్తూనే ఉన్నారని చింతమనేని ప్రశ్నించారు. రాప్తాడులో జరిగిన వైసిపి అల్లరి మూకల దాడిలో గాయపడిన జర్నలిస్ట్ శ్రీ కృష్ణకు చింతమనేని ప్రభాకర్ సంఘీభావం తెలియజేశారు. అవినీతి అక్రమాలతో నిండి పోయిన వైసిపి ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎవరిది అభివృద్ధి పాలనో, ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసని ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వైసిపి నాయకులు బూటకపు ప్రసంగాలు చేయటం మానుకుని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సూచించారు.

# చీరకట్టులో మెరిసిన పూజ హెగ్డే

పూజ హెగ్డే .. వెండితెరపై జారిపోయే నాజూకు సౌందర్యం. చక్కని కనుముక్కుతీరు .. కాడమల్లె పూవు లాంటి ఆకర్షణీయమైన రూపం ఆమె సొంతం. పూజ హెగ్డే తన కెరియర్ ను ఆరంభించిన తరువాత స్టార్ హీరోయిన్ అనిపించుకోవడానికి ఎక్కువ సమయం పట్టలేదు. తెలుగు .. తమిళ .. హిందీ భాషల్లో ఆమె సినిమాలు చేస్తూ వెళ్లింది. ఒకానొక దశలో వరుసగా పాన్ ఇండియా సినిమాలలో మెరిసింది. అయితే దుర దృష్టవశాత్తు ఆ సినిమాలు వరుసగా పరాజయం పాలవుతూ వచ్చాయి. అదే ఇంకొకరైతే డిప్రెషన్ లోకి వెళ్లి పోయేవారు. కానీ పూజా మాత్రం లైట్ తీసుకుని తరువాత సినిమాల పనుల్లో పడిపోయింది. ఈ నేపథ్యంలో ఆమె నుంచి వచ్చిన లేటెస్ట్ పిక్స్ కుర్రాళ్లను ఊరిస్తున్నాయి. ఊహాలోకంలో ఉత్సాహంతో పరుగులు పెట్టిస్తున్నాయి. ఆమెను చూడటానికి కనురెప్పలు కూడా అడ్డమేననేది కుర్రాళ్ల భావన. ట్రెడిషనల్ లుక్ తో పూజ మరింత గ్లామరస్ గా కనిపిస్తోంది. ఆమె ఎంచుకున్న శారీ కలర్ .. నాజూకు అల్లికలతో కూడిన ఆభరణాలు .. మరింత అందాన్ని ఆవిష్కరిస్తున్నాయి. మంచి హైటూ .. అందుకు తగిన ఫిజిక్ కారణంగా చీరకట్టులో పూజ మరింత ఆకర్షణీయంగా అనిపిస్తోంది. పూజను ఇలా చూస్తుంటే సంక్రాంతి .. దసరా .. దీపావళి మూడు పండుగలు ముంగిట్లోకి వచ్చి నిలుచున్నట్టుగా లేదూ!







# రామ్ చరణ్ 'ఆర్‌సీ16' హీరోయిన్ గా జాన్వీ


గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ లో బిజిబిజీగా ఉన్న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఇప్పటికే తన కొత్త ప్రాజెక్టును కూడా అనౌన్స్ చేశారు. 'ఆర్‌సీ16' పేరుతో కొత్త సినిమా తెరకెక్కించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉప్పెన సినిమా ఫేం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. ఇప్పటికే కథా చర్చలు, మ్యూజిక్ సిటింగ్స్ కూడా పూర్తయ్యాయని, ఏప్రిల్ నుంచి సెట్స్ మీదికి వెళ్ల నుందని తెలుస్తోంది. అయితే, ఈ సినిమాలో హీరోయిన్ గా ఎవరిని తీసుకుంటున్నారనే విషయంపై నిన్నటి వరకూ సస్పెన్స్ నెలకొంది. పలువురు హీరోయిన్ల పేర్లు ప్రచారంలో ఉన్నా వాటిని చిత్ర బృందం ధ్రువీకరించలేదు. తాజాగా ఈ సస్పెన్స్ తొలగిపోయింది. రామ్ చరణ్ కొత్త సినిమాలో అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటించనుందని సమాచారం. ఈ విషయాన్ని జాన్వీ కపూర్ తండ్రి, బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్ కన్ఫామ్ చేశారు. రామ్‌చరణ్‌తో జాన్వీ కపూర్ కాంబినేషన్ పై చాలారోజులుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా 'ఆర్‌సీ16' చిత్రంలో ఈ జంట కలిసి నటించనుందని కన్ఫామ్ అయింది. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బోనీకపూర్ చెబుతూ 'రామ్ చరణ్ తో జాన్వీ నటించనున్న చిత్రం త్వరలో ప్రారంభం కానుంది' అని తెలిపారు. రామ్‌చరణ్ ప్రస్తుతం గేమ్ ఛేంజర్ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా పూర్తయ్యాక.. అంటే ఏప్రిల్ నుంచి 'ఆర్‌సీ16' సినిమా సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు వెల్లడించాయి. కాగా, జాన్వీ కపూర్ కు తెలుగులో ఇది రెండవ సినిమా కానుంది. ఇప్పటికే ఆమె దేవర సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే!





# డీఎంకేతో పొత్తుపై క్లారిటీ ఇచ్చిన కమల్

రానున్న లోక్ సభ ఎన్నికల్లో అధికార డీఎంకే పార్టీతో పొత్తుపై ప్రముఖ సినీ నటుడు, మక్కల్ నీధి మయ్యమ్ పార్టీ అధినేత కమలహాసన్ కీలక ప్రకటన చేశారు. డీఎంకేతో పొత్తుకు సంబంధించి రెండు రోజుల్లో ప్రకటన చేస్తానని చెప్పారు. చెన్నై ఎయిర్ పోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికెలు తమకు ఒక మంచి అవకాశమని... ఎన్నికలకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మరో రెండు రోజుల్లో గుడ్ న్యూస్ తో మిమ్మల్ని కలుస్తానని కమల్ అన్నారు. డీఎంకే, ఎంఎన్ఎం పార్టీల పొత్తుపై గత సెప్టెంబర్ లోనే తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ హింట్ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఎంఎన్ఎంతో పొత్తుపై పార్టీ నేతలు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. మరోవైపు, సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఇటీవల దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఉదయనిధికి కమల్ మద్దతుగా నిలిచారు. 2018లో ఎంఎన్ఎం పార్టీని కమల్ స్థాపించారు. ఆ తర్వాత 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికలు, 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పార్టీ ఓటమిపాలయింది.



# సురేఖకు బర్త్ డే విషెస్ చెప్పిన మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి తన అర్ధాంగి సురేఖకు సోషల్ మీడియా వేదికగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. "నా జీవన రేఖ, నా సౌభాగ్య రేఖ, నా భాగస్వామి సురేఖ.. నా లైఫ్‌లైన్‌కి, నా విజయానికి కారణమైన సురేఖకు పుట్టిన రోజు శుభాకాంక్షలు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలి" అని ఎక్స్ వేదికగా మెగాస్టార్ ఆకాంక్షించారు. చిరంజీవి ప్రస్తుతం సురేఖతో కలిసి విదేశాల్లో ఉన్నారు. విశ్వంభర షూటింగ్ నుంచి బ్రేక్ తీసుకున్న చిరంజీవి అర్ధాంగితో కలిసి యూఎస్ వెళ్లారు. ఈ విషయాన్ని చిరు స్వయంగా వెల్లడించారు. హాలీడే కోసం యూఎస్ వెళ్తున్నామని, వచ్చాక తిరిగి విశ్వంభర సినిమా షూటింగ్ ప్రారంభిస్తామని చెబుతూ సురేఖతో విమానంలో దిగిన సెల్ఫీని షేర్ చేశారు.

# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన గీతామాధురి..

ప్రముఖ గాయని గీతామాధురి రెండో బిడ్డకు జన్మనిచ్చింది. ఈ నెల 10న తమకు కొడుకు పుట్టాడంటూ గీతామాధురి భర్త, సింగర్, నటుడు నందు సోషల్ మీడియాలో వెల్లడించాడు. ఈ విషయాన్ని కాస్త ఆలస్యంగా అభిమానులతో పంచుకున్నాడు. రెండో బిడ్డ పుట్టడంతో గీతామాధురి ఇంట్లో సంబరాలు మిన్నంటగా.. సోషల్ మీడియాలో అభిమానులు శుభాకాంక్షలు చెబుతూ కామెంట్లు పెడుతున్నారు. గీతామాధురి సీమంతం వేడుకలకు సంబంధించిన ఫొటోలు ఇటీవల వైరల్ గా మారిన విషయం తెలిసిందే. ఈ వేడుకలో సుమారు 800 మందికి గీతామాధురి, నందు అన్నదానం చేశారు. నందు స్వయంగా వంటకాలను తయారుచేయించి వడ్డించారు. కొంతకాలంగా గీతామాధురి పాటలకు దూరమైంది. ఈ విషయంపై యూట్యూబ్ చానళ్లలో ప్రచారం జరగడంతో కిందటి నెల గీతామాధురి వివరణ ఇచ్చింది. దాక్షాయణి ప్రకృతి (తన కూతురు) అక్క కాబోతోందంటూ ప్రెగ్నెన్సీ విషయాన్ని బయటపెట్టింది. ప్రెగ్నెన్సీ కారణంగా విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపింది. ఇటీవల జరిగిన తన సీమంతం ఫొటోలను ఇన్ స్టా వేదికగా పంచుకుంది. తాజాగా తనకు కొడుకు పుట్టినట్లు పోస్ట్ చేసింది. నందు, గీతామాధురి ప్రేమించుకుని, పెద్దలను ఒప్పించి 2014లో పెళ్లి చేసుకున్నారు. 2019లో ఈ దంపతులకు పాప పుట్టింది. పాపకు దాక్షాయణి ప్రకృతి అంటూ నామకరణం చేశారు.

